జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 04 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 88 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:44 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

**పలు కీలక అంశలపై చర్చించే అవకాశం**

హైదరాబాద్,జూన్ 3(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం

మిగతా1 2లో..

## కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

నిరసనగా నేడు జాగృతి మహాధర్నా

హైదరాబాద్,జూన్ 3(ప్రజాజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా

మిగతా 2లో..

# అప్రమత్తంగా ఉండాలి

**24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్**

**వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు**

**వర్షాకాల సన్నద్ధతపై సీఎం రేవంత్ సమీక్ష**



హైదరాబాద్,జూన 3(ప్రజాజ్యోతి): అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.

మిగతా 2 లో..

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

**రైతులను దగా చేసిన ధరణి పోర్టల్**

**అత్యతం పారదర్శకంగా భూభారతి**

**కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి**



ఖమ్మం,జూన్3(ప్రజాజ్యోతి): రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం

మిగతా 2 లో..

# అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే

**అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి**

**వారికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది**

**అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం**

**మంచి మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలి**

**డాలస్ పర్యటనలో విద్యార్థులతో కేటీఆర్**

హైదరాబాద్,జూన్3(ప్రజాజ్యోతి): అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను

మిగతా 2 లో..



## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,జూన్ 3(ప్రజాజ్యోతి): గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో

మిగతా 2 లో..

## లష్కరే ముసుగుకు చైనా రక్షణ

- చైనా అండతోనే టీఆర్ఎఫ్ పేరు తప్పింపు
- అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్



న్యూఢిల్లీ,జూన్ 3(ప్రజాజ్యోతి): జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి వెనుక ఉన్న లష్కరే తొయిబా ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను చైనా కాపాడుతోందని అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్ మండిపడ్డారు. పాకిస్థాన్ ప్రభుత్వం చైనా అండతో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లోనూ, ప్రెస్‌నోట్‌లోను టీఆర్ఎఫ్ పేరును తప్పించిందని అన్నారు. బ్రెజిల్ దౌత్యవేత్త, బ్రెజిల్ అధ్యక్షుడు ప్రధాన సలహాదారులు సెల్సో అమోరిమ్‌తో జరిపిన సమావేశంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూఎన్ ఆంక్షల కమిటీ-కి టీ-ఆర్ఎఫ్‌కు సంబంధించిన సాక్ష్యాలను పలుమార్లు సమర్పించామని, ప్రతి సందర్భంలోనూ తన మిత్రదేశం పాకిస్థాన్‌కు అండగా నిలుస్తూ టీ-ఆర్ఎఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటోందని

మిగతా 12 లో..

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు

**తాపీమేస్త్రీ నాగరాజుకు 20 ఏళ్ల జైలు**

హైదరాబాద్,జూన్ 3(ప్రజాజ్యోతి): సరూర్‌నగర్ పీఎస్‌లో నమోదైన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో రంగారెడ్డి కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. సూర్యాపేట జిల్లా నడిగూడెం

మిగతా 12 లో..

## సోషల్ మీడియా ప్రొఫైల్ ఉండాల్సిందే

**లాక్ చేసినా అనుమానాస్పద కేసుగా పరిశీలన**

**వీసా నిబంధనల్లో పేర్కొన్న అమెరికా**

వాషింగ్టన్,జూన 3(ప్రజాజ్యోతి): హార్వర్డ్ యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునే విదేశీయుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తామని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల

మిగతా 12 లో..

# భూములకు భూధార్ కార్డు

**ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్**

- భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వెల్లడి
- సర్వేయర్లను నియమించి భూముల సర్వే
- గత పదేళ్లపాటు రైతులు నాని ఇబ్బందులుపడ్డారు
- ఎర్రుపాలెం రెవెన్యూ సదస్సులో మంత్రి తుమ్మల
- తెలంగాణ నేతన్నకు భరోసా పథకం
- రూ. 48.00 కోట్లు కేటాయింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



ఖమ్మం,జూన్3(ప్రజాజ్యోతి): మనుషులకు ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం సదస్సుకు మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.

## జైషే టాప్ కమాండర్ మౌలానా ఇసార్ మృతి

**అనుమానాస్పద స్థితిలో మృతదేహం గుర్తింపు**

ఇస్లామాబాద్,జూన 3(ప్రజాజ్యోతి): జైషే మహమ్మద్ టాప్ కమాండర్ మౌలానా అబ్దుల్ అజీజ్ ఇసార్ హతమయ్యాడు. పాకిస్థాన్‌లోని పంజాబ్ జిల్లాలో అనుమానాస్పద స్థితిలో అతను మరణించినట్టు- పలు మీడియా సంస్థలు వెల్లడించాయి.



ఇండియాలో పలు ఉగ్రదాడుల ప్రధాన సూత్రధారిగా ఇసార్ ఉన్నాడు. జైషే వర్గాల సమాచారం ప్రకారం, జూన్ 2న ఇసార్

మిగతా 2 లో..

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

- ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్
- రాహుల్ గాంధీ విమర్శలు

భోపాల్,జూన 3(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని

మిగతా 12 లో..



# సంపాదకీయం

## వృధానీటి వినియోగం చేపట్టాల్సిందే !

అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. సూక్ష్మ సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృధాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఏపి ప్రభుత్వం తెలంగాణతో కూడా చర్చించి అనుమానాలు నివృత్తిచేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగపూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేళ్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందుచూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్ధిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్నమూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ధి పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ప్రజలు తిరిగి తెలుగుదేశం కూటమికి అధికారం కట్టబెట్టారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేక పోయారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నా పట్టించుకోలేదు. భూములిచ్చిన రైతులు మోసపోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్థితి కక్కలేక మింగలేక అన్న చందంగా మారింది. తమ భూములను తమకిమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అమరావతిని పక్కన పడేశారు. కేవలం డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ అన్నదే అబివృద్ధి అన్నచందంగా సాగింది.

# అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే



మొదటిపేజీ తరువాయి..

అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ-ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

# కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

# భూములకు భూధార్ కార్డు

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా తుమ్మల సదస్సులో మాట్లాడుతూ.. కంప్యూటర్ లో భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వస్తాయని, లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులను నిమమిస్తున్నామని, రెవెన్యూ అధికారులు గ్రామాల్లోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. భూమి సమస్యలకు పరిష్కారాలు అభించక పదేళ్లపాటు రైతులు ఇబ్బంది పడ్డారని తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రైతుబంధు రూ. 7600 కోట్లు- చెల్లించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ ఇచ్చే స్థితిలో కూడా లేని పరిస్థితి నుంచి, ఇప్పుడు రైతులకు అన్ని వనరులు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని, అధికారులను అక్కడికే వెళ్లొద్దని ఆదేశించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నష్టపోయిన రైతులకు నేరుగా పరిహారాలు అందించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రికీకరణ, పంటల భీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్రం 2,500 కోట్లు- ఆపేయడాన్ని విమర్శించారు. గతంలో రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలుగా 2014లో ప్రకటించి 2018లో సగం మందికే చెల్లించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం రూ. 40,683 కోట్ల వ్యయం చేసి, మద్దతు ధరలు కల్పించిందన్నారు. సన్న రకాలకు ఎకరాకు రూ. 500 బోనస్ ప్రకటించి, పీడీఎస్ ద్వారా పంపిణీ ద్వారా పేద రైతులకు మేలు చేసినట్లు వివరించారు. కందులు, సోయాబీన్, జొన్న వంటి పంటల దిగుబడుల పరిమితిని పెంచి ప్రభుత్వమే కొనుగోలు చేసిందని తెలిపారు. రైతు భీమా కొనసాగిస్తూ, 2023 కంటే ఎక్కువ మంది రైతులను భీమా పరిధిలోకి తీసుకురాగలిగామని చెప్పారు. రైతుల ప్రీమియంలను కూడా ప్రభుత్వం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మట్టి పరీక్షలు, శిక్షణ కార్యక్రమాలు, డ్రిప్ పరికరాల పంపిణీ వంటి అన్ని పథకాలు పునరుద్ధరించామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి రైతు పేరుతో విషప్రచారం చేస్తున్నారని, ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. గత పదేళ్లలో రైతు సంక్షేమానికి తిలోదకాలు ఇచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వాన్ని నిందించడం సిగ్గుచేటన్నారు. ఇది పవిత్ర మైన కార్యక్రమమని, ఇది శుభసూచకమని, ఇదొక విప్లవాత్మకమైన కార్యక్రమమని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే భూ భారతిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. దొంగ పాస్ బుక్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాల్సిన పరిస్దితి ఏర్పడిందని, చెరువులు రహదారులు డొంకలు అన్నీ ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు భూ భారతి తెచ్చామని మంత్రి చెప్పారు.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

మొదటిపేజీ తరువాయి..

లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు.

# జైషే టాప్ కమాండర్ మౌలానా ఇసార్ మృతి

మొదటిపేజీ తరువాయి..

మరణించాడని, అతని మృతదేహాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తించారని తెలుస్తోంది. గుండెపోటుతో ఆయన మరణించి ఉండచ్చని చెబుతున్నారు. అయితే నిర్దిష్టమైన కారణం ఏమిటనేది ఇంకా తెలియలేదు. పంజాబ్‌లోని బహావాల్‌పూర్‌లో ఉన్న జైషే ప్రధాన కార్యాలయం వద్ద అంత్యక్రియలు జరగనున్నాయి. ఇండియాలో పలు భారత్ వ్యతిరేక కార్యకలాపాలు, ఉగ్రదాడుల వ్యూహరచనలో ఇసార్ ప్రమేయం ఉంది. అతని మరణం వెనక అనుమానించదగిన కారణాలు ఉండొచ్చని పలువురు భద్రతా విశ్లేషకులు చెబుతున్నారు. జైషే అత్యున్నత వ్యూహకర్తలలో ఒకరైన ఇసార్ 2016 నగ్రోటా దాడితో సహా ఇండియాలో పలు ఉగ్ర కుట్రల వెనుక ఉన్నాడు. భారత వ్యతిరేక భావాలను రెచ్చగొట్టడమే లక్ష్యంగా ఆయన ప్రసంగాలు ఉంటాయని చెబుతారు.

# అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్,జూన్ 3(ప్రజాజ్యోతి): తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి.

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

మొదటిపేజీ తరువాయి..

గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

**LOST OF PASSPORT**

I, **Mohammed Iqbal** S/o. Mohammed Ismail, R/o. 12-196/A, Adarsh Nagar, Opp. IDPL Colony, Balanagar, Medchal District 500037.

This notice is hereby given to caution the general public that the above said has lost/ misplaced his original travel document, Passport bearing No. N382188 issued at Hyderabad on 21st January' 1993. A formal complaint pertaining to lost document has been registered at Balanagar PS of Cyberabad Commissionerate.

The general public are hereby cautioned not to deal with the said lost document in any manner. If anyone found may handover the document to the under mentioned.

**Mohammed Iqbal**
R/o. 12-197/A, Adarsh Nagar, Balanagar, Medchal District 500037.
**Mob: 9396854205**

# జిల్లాలో బడి బాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి





**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 03 ప్రజాజ్యోతి :** జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యతో కలిసి విద్యాశాఖ పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి కార్మిక మహిళ శిశు సంక్షేమ వెనుకబడిన తరగతుల సంక్షేమ మైనారిటీ గిరిజన సంక్షేమ షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ అధికారులతో బడిబాట కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అన్ని గ్రామాలలో మున్సిపాలిటీలలో బడిబాట కార్యక్రమం ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలు 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ పాఠశాలలో చేర్పించే విధంగా కార్యచరణ చేపట్టాలని, గ్రామాలలో గల ప్రతి ఇంటిని సందర్శించి 5 సంవత్సరాల వయసు నిండిన వారిని గుర్తించి పాఠశాలలకు పంపించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గడప గడప కార్యక్రమం నిర్వహించి అంగన్వాడీలలో 5 సంవత్సరాల వయసు గల వారిని గుర్తించాలని పరిశ్రమలలో ఇటుక బట్టీలలో హోటళ్లలో పనిచేసే బాల కార్మికులను గుర్తించాలని ముఖ్యంగా బాలికలు ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు జిల్లాలో బడిబాట కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు మండల స్థాయిలో తహసిల్దార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల విద్యాధికారి ఐకెపిఎపిఎం ఉపాధి హామీ పథకం ఎపిఓఎస్ఐలతో కూడిన మండల కమిటీలు ఏర్పాటు చేసి వారికి కొన్ని పాఠశాలలను పర్యవేక్షణ కొరకు అప్పగించాలని తెలిపారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి ఆశ ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో ఉండే ప్రజాప్రతినిధులు కుల పెద్దలు స్వయం సహాయక సంఘాలు స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవాలని, బడిబాట కార్యక్రమం ద్వారా అరత కలిగి 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు బడిలో ఉండే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మాస్టర్ మైండ్స్ ద్వారా నిర్వహించే ఆన్లైన్ తరగతులకు గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకు సజీవన్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్ డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్ అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### మరో వ్యక్తికి గాయాలు



**బెల్లంపల్లి, జూన్ 03(ప్రజాజ్యోతి) :** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం పెగడపల్లి సమీపంలోని పత్తి జిన్నింగ్ మిల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భూక్య సురేష్ ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం బెల్లంపల్లి నుండి ఆసిఫాబాద్ కు వెళ్తున్న ట్రాక్టర్ వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ సురేష్ అక్కడికక్కడే మృతి చెందగా ప్రక్కన ఉన్న రాజు అనే వ్యక్తికి గాయాలు కాగా చికిత్స కోసం బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. మృతి చెందిన సురేష్ సోమ గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి కాగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు .అదేవిధంగా రహదారిపై ట్రాక్టర్ ,లారీని ప్రక్కకు తొలగించి ట్రాఫిక్ కు ఎలాంటి ఆటంకం లేకుండా తొలగించడం జరిగిందన్నారు.

## అక్రమ అక్రిడేషన్ కార్డులను వెంటనే రద్దు చేయాలి

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 03 ప్రజా జ్యోతి :** ప్రభుత్వం జారీ చేస్తున్నా అక్రిడేషన్ కార్డులను రెన్యూవల్ పద్ధతిలో రెన్యువల్ చేయడంతో వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంది ప్రభుత్వం పునర్ ఆలోచించి పత్రిక లకు అందిస్తున్న ప్రభుత్వ గుర్తింపు కార్డులను రెన్యూవల్ పద్ధతిని రద్దుచేసి వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానిక వర్కింగ్ జర్నలిస్టులు జిల్లాలో సంబంధిత పౌర సమాచార శాఖ అధికారి ఆయా ప్రభుత్వ కార్యక్రమాలను అక్రిడేషన్ కార్డు వారికే సమాచారం అందించడంతో వర్కింగ్ జర్నలిస్టులకు అందని సమాచారం సంబంధిత జిల్లా అధికారి వర్కింగ్ జర్నలిస్టులకు సమాచారం అందించే విధంగా చూడాలని కోరిన జర్నలిస్టులు

# భూసమస్యల పరిష్కారానికే 'భూభారతి' చట్టం

**బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్**



**బెల్లంపల్లి, జూన్ 03(ప్రజాజ్యోతి) :** ఎన్నో సంవత్సరా లుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ స్పష్టం చేశారు మంగళవారం తాండూరు మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెగడపల్లి గ్రామములో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చిన గొప్ప చట్టం భూభారతి అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు రెవెన్యూ అధికారులు తరలి వచ్చారన్నారని భూభారతి రెవెన్యూ సదస్సులో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్ద సదుపాయాలను పరిశీలించి రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తీసుకొచ్చామని పేర్కొన్నారు గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు మేధావులు రైతు సంఘాలు అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకొని వచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరి కృష్ణ తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న ఎంపీడీవో శ్రీనివాస్ హౌసింగ్ ఏఈ కావ్య ఎంపీఓ అనిల్ కుమార్ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించిన శాసనసభ్యులు
- నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి, జూన్ 03(ప్రజాజ్యోతి) :** సొంతింటి కల నెరవేరిందని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ అన్నారు తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనీ పెగడపల్లి గ్రామంలో మంగళవారం 20 మంది లబ్ధిదారులకు నూతన ఇందిరమ్మ ఇంటి పత్రాలను అందజేశారు అనంతరం నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అందులో బాగానే సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారన్నారు చిరకాలంగా నిలువ నీడలేని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లతో వారి కళ్ళల్లో ఆనందాన్ని కల్పించుదన్నారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా రెవెన్యూ శాఖ కీలక భూమిక నిర్వహిస్తుందని ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అన్నిటిని తప్పకుండా నెరవేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరి కృష్ణ తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న ఎంపీడీవో శ్రీనివాస్ హౌసింగ్ ఏఈ కావ్య ఎంపీఓ అనిల్ కుమార్ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిమా గిరిజనులపై అటవీశాఖ అధికారుల వేధింపులు నిలిపివేయాలి

**రిలే నిరాహార దీక్షకు మద్దతుగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి**




**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 03 ప్రజాజ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆదిమ గిరిజన భూరక్షణ పోరాట కమిటీ,రాజ్ గోండ్ సేవా సమితి, గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో 6వ రోజు శాంతియుత నిరసన దీక్షకు మద్దతుగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మద్దతు పలికారు అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో పోడు వ్యవసాయం చేస్తున్న రైతులపై అటవీ శాఖ అధికారులు అక్రమ కేసులు పెట్టి దౌర్జన్యాలు చేస్తున్నారనీ కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తులుగా అధికారులు పనిచేస్తున్నారు ఆదివాసి గ్రామాల్లో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ నిరసన తెలిపారు ఆదివాసీల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదం తో గిరిజన హక్కులు సాధించిన అమరజీవి కొమురం భీం పోరాటాన్ని గుర్తు చేశారు ఆదివాసి గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ అధికారులు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు ఆదివాసుల కోసం నేను అండగా ఉంటా అని ఇప్పటికైనా అధికారులు స్వేచ్ఛగా గిరిజనుల హక్కులకు అడ్డు రాకుండా శాంతి యుతంగా ఉండాలని లేని యెడల పరిస్థితి ఉద్రుతం చేసి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ గిరిజన పోరాట సమితి సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో శుద్ధ జల ప్లాంట్ ప్రారంభం

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 03 ప్రజాజ్యోతి :** కొమురం భీమ్ జిల్లా కేంద్రానికి సమీపంలోని అంకుశాపూర్ గ్రామంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం శుద్ధ జలాన్ని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు మంగళవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన శుద్ధ జల ప్లాంట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి లతో కలిసి ప్రారంభించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు అధ్యాపకులకు, సిబ్బందికి ఉపయోగకరంగా శుద్ధ జల ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు అనంతరం ఇటీవల పొరుగు సేవల పద్ధతిలో ఎంపికైన వారి ధృవపత్రాలను పరిశీలించారు వైద్య విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

**కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 3, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్, నిర్మల్ గ్రామీణ మండలం అక్కపూర్‌లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అక్కపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులపై అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం పాఠశాలలో తరగతిగదులు, ఇంకుడు గుంత, లైటింగ్ వంటి వసతులను కలెక్టర్ పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని,పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్లు సరిత, సంతోష్, ఎంపీడీవో గజానన్, గిర్దావర్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నియమాలు ఉల్లంఘిస్తే వేటు శాంతిభద్రతలకు పోలీసు యాక్టు

**ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 3, (ప్రజాజ్యోతి) :** శాంతి భద్రతల నియమాలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా వేటు తప్పదని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లాలో జూన్ 1 నుండి 30 వరకు పోలీస్ ఆక్ట్ 1861 అమల్లో ఉన్న విషయాన్ని పేర్కొన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడడానికే దీనిని అమలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా సంబంధిత ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఎవరు బహిరంగ సభలను నిర్వహించరాదని ఊరేగింపులు ధర్నాలు చేయరాదని తెలిపారు. నిషేధిత వస్తువులైన కత్తులు, చాకులు, రాళ్లు వంటి ఆయుధాలను కలిగి ఉన్నట్లయితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనవసరంగా జనసమూహం ప్రోగు చేయడం ఉద్రేకపూరిత మాటలు మాట్లాడడం ఈ యాక్టు ప్రకారం సరికాదని వివరించారు. ప్రజల శాంతి భద్రతలకు అమలు చేస్తున్న ఈ యాక్టుకు అందరి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పటిష్టమైన విద్య బోధన

- టీఎస్ యుటిఎఫ్ కార్యదర్శి పెంట అశోక్




**ఖానాపూర్ జోన్ 3(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే పటిష్టమైన విద్య లభిస్తుందని నిష్ణాతులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన జరుగుతుందని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్మల్ జిల్లా కార్యదర్శి పెంట అశోక్ ఊరి ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించాలని అన్నారు. మంగళవారం మండలంలోని మస్కాపూర్, సుర్జాపూర్, గోసంపల్లి, దిల్వార్పూర్, సత్తనపల్లి, తర్లపాడ్‌లలో పిల్లల నమోదు కై ఎన్రోల్మెంట్ జాతను నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిస్తే సర్వతోముఖాభివృద్ధి చెందుతారని అన్నారు. అన్నిరకాల సౌకర్యాలు ప్రభుత్వ బడిలోనే ఉంటాయన్నారు. ఉచిత విద్య ఉచిత పుస్తకాలు ఉచిత భోజన సైతం లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట అశోక్, జిల్లా కార్యదర్శులు, భుక్య రాజునాయక్, వెన్నం అంజయ్య, ఆకుల రాజేశ్వర్, అంబటి నారాయణ, కాట్లే బాపురెడ్డి, గుజరాతీ వినోద్ కుమార్, గాజర్ల నారాయణ వర్మ మంగళవారం విస్తృతంగా పర్యటించి గ్రామాల్లో పిల్లలను సర్కార్బడులలో చేర్పించడానికి పేరెంట్స్‌ని చైతన్యవంతుల్ని చేశారు.

# కాపరబోయిన శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా సాయి భోజన్

**బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**బెల్లంపల్లి, జూన్ 03(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బెల్లంపల్లి వాస్తవ్యులు దాతలు కీర్తిశేషులు కాపరబోయిన శ్రీనివాస్ జ్ఞాపకార్ధంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ



సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతరాజుల తిరుపతి, గుండారపు చక్రపాణి లలిత, శ్రావణి మరియు దాతలు, తదితరులు పాల్గొన్నారు.



బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

– డీఈఓ రమేష్ కుమార్‌కు టియుడబ్ల్యూ (హెచ్143)వినతి



**నాగర్ కర్నూల్ – 03 జూన్ ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా లోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఇద్దరికి ఉచిత విద్యను అందించాలని కోరుతూ మంగళవారం డీఈఓ రమేష్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ప్రతి ఏడాది అందించే విధంగా ఈ ఏడాది కూడా ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని కోరగా స్పందించిన జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ సర్కులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణకు జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతోపాటు రాయితీతో కూడిన విద్యను అందించే విధంగా సర్క్యులర్ జారీ చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమాలలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్,తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 అనుబంధ సంఘం ఐజేయు జాతీయ నాయకులు జెమిని సురేష్, హౌదేకార్ ఉమా శంకర్,ఫోటో జర్నలిస్ట్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు కపిలవాయి రాజులతోపాటు టియుడబ్ల్యూజే హెచ్143 తాలూకా మండల కమిటీల బాధ్యులు,సభ్యులు,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఫోటో,వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి కీలకంగా మారుతోంది: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల జూన్03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గ్రామస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి కీలకంగా మారుతోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.మంగళవారం గద్వాల్ మండలం అనంతపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొని భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ,రిజిస్ట్రార్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు,ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో వ్యక్తిగతంగా మాట్లాడారు.వారి భూ సంబంధిత సమస్యలు అడిగి తెలుసుకుని, పరిష్కార మార్గాలపై సూచనలు ఇచ్చారు.అధికారులకు తగిన మార్గదర్శకాలు తెలియజేసి, సమస్యలు వేగంగా పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు.భూ భారతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జూన్ 03 నుండి జూన్ 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం అన్ని దరఖాస్తులు స్వీకరించేంత వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.రైతుల భూ సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని,ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి దశలో బాధ్యతతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో జరిగే భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ అలివేలు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, రెవిన్యూ సిబ్బంది,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 03:** అలంపూర్ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను 80 మంది లబ్ధిదారులకు అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చెక్కుల మొత్తం అమౌంటు 21,06,700/–లక్షలు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ప్రతి పేదవానికి సహాయపడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఇటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 3:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి అనిహౌఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.హౌమహబూబ్ నగర్ నియోజకవర్గం లోని హన్వాడ మండలం కొత్తపేట గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ సెంటర్ ను మంగళవారం నాడు ప్రారంభించి సబ్సిడీ ద్వారాహౌ కుట్టు మిషన్లు పంపిణి చేశారు.హౌఅనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్రను గుర్తించి, వారిని అన్ని రంగాల్లో సమానంగా ప్రోత్సహించాలన్నారు. గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిక్షణ పొందినంక మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు వద్ద మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ పొందవచ్చు అని ఆయన తెలిపారు.హౌ ప్రజా ప్రభుత్వంహౌ మహిళల సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు.హౌఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.హౌ గ్రామాలను ఎంపిక చేసుకొని గ్రామాల్లో ఉన్న మహిళల సాధికారత కోసం పనిచేయడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి. మారేపల్లి సురేందర్ రెడ్డి. హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్. కార్యనిర్వహక అధ్యక్షులు చెన్నయ్య గ్రామ స్వరాజ్య సంస్థ అధ్యక్షహౌ కార్యదర్శులు పప్పుల సుధాకర్.తల్లూరి సలేందర్ కుమార్. కో ఆర్డినేటర్ వట్టెం రాములమ్మ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిఫాల్ట్ ఉన్న రైస్ మిల్లర్లు సియంఆర్ క్లియర్ చేసి మిల్లింగ్ కొనసాగించాలి

– ప్రభుత్వ వడ్లు తీసుకోకుండా ప్రైవేటుగా వడ్లు తీసుకొని మిల్లింగ్ చేస్తే కఠిన చర్యలు

– డిఫాల్ట్ మిల్లర్లు క్లియర్ చేసి నిజాయితీగా ముందుకు వస్తే సహకరించేందుకు సిద్ధం

– పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్





**వనపర్తి ప్రతినిధి, జూన్ 03 (ప్రజా జ్యోతి):** వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉన్న రైస్ మిల్లులు సగానికి పైగా డిఫాల్ట్ అయి ఉండటం ధాన్యం సేకరణకు ప్రధాన సమస్యగా మారిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ అన్నారు. మంగళవారం ఉదయం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ సి. సమావేశ మందిరంలో వరి కొనుగోలు పై వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా అధికారులు, మిల్లర్లు, ఐ.కే.పి, పి. ఎ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్, వనపర్తి అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు. సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ వరి కొనుగోలు విషయంలో రాష్ట్రంలో ఎక్కడా లేని సమస్య నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వస్తుందని అన్నారు. దీనికి ప్రధాన కారణం వనపర్తి జిల్లాలో 184 రైస్ మిల్లులు ఉండగా సగానికి పైగా డిఫాల్ట్ అయి ధాన్యం తీసుకోవడంలో దూరంగా ఉండటం ఏంటని విస్మయం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో సైతం సగానికి పైగా మిల్లులు డిఫాల్ట్ అయ్యాయన్నారు. వనపర్తి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి అయితే మిల్లింగ్ చేయడానికి మిల్లులు లేకపోతే మిల్లింగ్ ఎవరు చేస్తారని ప్రశ్నించారు. తాత్కాలికంగా గోదాముల్లో నిల్వ చేసినప్పటికీ అంతిమంగా తిరిగి మిల్లులకు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి వడ్లు తీసుకోకుండా ప్రైవేట్ వడ్లు తీసుకొని మిల్లింగ్ చేస్తున్న డిఫాల్ట్ మిల్లుల పై చర్యలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. డిఫాల్ట్ మిల్లర్లు పాత సి.యం.ఆర్. ను క్లియర్ చేసి ప్రభుత్వం నుండి వడ్లు తీసుకోడానికి ముందుకు రావాలని, సి.యం.ఆర్ క్లియర్ చేసిన వారికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. మిల్లర్ల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం నాణ్యమైన వడ్లు మిల్లుకు రాకపోవడం వల్ల క్వింటాలుకు 67 కిలోలు రావాల్సిన బియ్యం 62 కిలోలు మాత్రమే వస్తుందని, తద్వారా మిల్లరు నష్టపోతున్నారని ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తెచ్చారు. స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఎఫ్. ఎ .క్యూ ప్రకారంగా వడ్లు రావడంలేదని మిల్లర్లు చెప్పడం సరికాదని, కొనుగోలు కేంద్రాలకు ఆధునిక పాడి క్లీనర్లు, ఎండబెట్టే యంత్రాలు, సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచి సరైన తేమ శాతం వచ్చాకే తూకం చేసి మిల్లులకు పంపించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాకు మరికొన్ని పాడి క్లీనర్ లు, వాక్యూమ్ పాడి క్లీనర్ లు పంపించడం జరుగుతుందని, తడిచిన ధాన్యం సైతం యంత్రాల ద్వారా ఎండబెట్టి తాలు, చెత్త లేకుండా సరైన తేమతో కొనుగోలు చేసి మిల్లులకు పంపించడం జరుగుతుందన్నారు. యంత్రాల ద్వారా వరి కోతలు చేసే సమయంలో 18 నుంచి 20 ఆర్పీఎం, గేర్ స్లాట్ బి1 లో ఉంచడం, బ్లోయర్ ఆన్ లో పెట్టుకొని వరి కోతలు చేసేవిధంగా చూడాలని, నిబంధనలు పాటించని హార్వెస్టర్ల పై కేసులు నమోదు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అదే విధంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో ఏ రబీ లోనూ లేని విధంగా వనపర్తి జిల్లాలో అత్యధికంగా వరి పండిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి రూ. 571కోట్లు 39145 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం 415 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 253 కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు పూర్తి అయిందన్నారు. మరో 20 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉందని తెలియజేశారు. జిల్లాలో 184 మిల్లులకు గాను డిఫాల్ట్ మిల్లులు పోను కేవలం 77 మిల్లులకు మాత్రమే వడ్లు కేటాయించడం జరిగిందని అయినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ అమరేందర్, వనపర్తి సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం లు, జిల్లా అధికారులు, మిల్లర్లు, ఐ.కే.పి, పి. ఎ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 03 (ప్రజా జ్యోతి):** ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. వనపర్తి జిల్లాలో జూన్ 3 నుంచి జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం పానగల్ మండలంలోని బండపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత ప్రొఫార్మలో పూరించి అధికారులకు ఇవ్వాలని, అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. సాదా బైనామ పై వివరిస్తూ 2020 సంవత్సరంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, మిగిలిన సాదా బైనామా దరఖాస్తుల విషయంలో కోర్టు నుండి సూచనలు వచ్చాక పరిశీలించడం జరుగుతుందన్నారు. భూ సమస్యల పై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకొని భూ తగాదాలు, సమస్యలు పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు. షెడ్యూలు ప్రకారం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఆర్.ఐ ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అందరం కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

– ఏ ఒక్కరు నష్టపోకుండా తగిన పరిహారం చెల్లిస్తామని హామీ

– బీఆర్ఎస్ పార్టీ హయాంలో నమ్మించి మోసం చేశారని వాపోయిన బాధితులు

– మార్నింగ్ వాక్‌లో రోడ్డు విస్తరణ బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

– కోల్పోతున్న ఆవాసాలను బట్టి డబల్ బెడ్ రూంలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, నష్టపరిహారం, అందిస్తామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే





**వనపర్తి ప్రతినిధి, జూన్ 03 (ప్రజా జ్యోతి):** అందరం కలిసి ముందుకెళితే వనపర్తి పట్టణం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని, వనపర్తి పట్టణంలో చేపట్టే రోడ్ల విస్తరణ కు ప్రతి ఒక్కరు సహకరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కోరారు. మంగళవారం ఉదయం వనపర్తి పట్టణంలోని పాన్గల్ రోడ్డులో గల 22, 23 వార్డుల లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రోడ్డు విస్తరణలో నివాసాలను కోల్పోతున్న బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి ఆర్డీఓ, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో బాధితులను కలిసిన ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలోనే బాధితులకు కావలసిన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పార్టీ పాలనలో రోడ్ల విస్తరణకు అంకురార్పణ చేశారని నాడు ఎన్నో హామీలను గుప్పించి అడుగడుగునా తమను మోసం చేసి పోయారని ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వారి గోడును ఎమ్మెల్యే ముందు వెళ్ళబోసుకున్నారు. బాధితుల నష్టాన్ని బట్టి కావలసిన పరిహారాన్ని అందించాలని వారు కోరారు. ఇప్పటికే కొంతమందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అవి ఉపయోగానికి పనికి రాకుండా ఉన్నాయని వాటిని సరిచేసి ఇవ్వాలని, అదేవిధంగా వృద్ధులైన తమకు సెకండ్ ఫ్లోర్ థర్డ్ ఫ్లోర్లలో ఇండ్లను కేటాయిస్తే వెళ్లలేకపోతున్నామని వారు వాపోయారు. తమకు అనుకూలమైన చోట ఇప్పించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. బాధితుల నుంచి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే స్పందిస్తూ రోడ్డు వెడల్పు చేయడం తప్పనిసరి అనీ దానికి అందరూ సహకరించాలని రోడ్డు వెడల్పులో ఇండ్లను కోల్పోతున్న ప్రతి ఒక్కరికి వారి వారి నష్టానికి తగినట్లుగా తగిన సహాయ సహకారాలు అందజేస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ ఒక శాశ్వత పెట్టుబడి లాంటి పంట

– జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల జూన్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** అయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా స్థిర ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. మంగళవారం ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామంలో హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొని స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యత,దీని ద్వారా రైతులకు లభించే ఆదాయ మార్గాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు.అయిల్ పామ్ ఒక శాశ్వత పెట్టుబడి లాంటి పంట%–%ఒకసారి నాటితే పలు సంవత్సరాలపాటు ఆదాయం ఇస్తుందని అన్నారు.ఇది నీటి వినియోగం తక్కువగా ఉండే పంటగా రైతులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ప్రోత్సాహక కార్యక్రమాల కారణంగా సాగు మరింత లాభదాయకంగా మారుతోందని అన్నారు.అనంతరం ఉపాధి హామీ పథకం కింద నాటిన మామిడి తోటను అదనపు కలెక్టర్ పరిశీలించారు. మొక్కల పెరుగుదల, నిర్వహణ, నీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి, తగిన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి అక్బర్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

– డిప్యూటీ తహశీల్దార్ అలవేలు మంగమ్మ



**ప్రజాజ్యోతి జూన్ 03.(గద్వాల డివిజన్)** ధరూర్ మండల పరిధిలో ని నీలహళ్లి గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మంగమ్మ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన రెవెన్యూ చట్టం “భూభారతి” అమల్లో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ధరణికిబదులుగా భూభారతి అందుబాటులోకి వచ్చిందని ఈ సదస్సులో రైతులకుభూసమస్యల గురించి అవగాహన కల్పించమన్నారు. భూసమస్యలపై రైతుల నుంచి పలు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూఅధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు, యువతతదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

– విద్యారంగాన్ని విస్మరించడంలో బి ఆర్ఎస్, కాంగ్రెసులకు తేడా లేదు.. – ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్..



**ఎల్కతుర్తి జూన్ 3( ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్కతుర్తి మండల విద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో ఆపరేటర్ సురేష్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయలేదని విమర్శించారు. ఈనెల జూన్ 12న ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలో కొట్టుమిట్టా డుతున్నాయని విద్యార్థులను వంచించడంలో బిఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు పెద్ద తేడా లేదని విమర్శించారు. రానున్నది వర్షాకాలమని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొన్ని బిల్డింగ్స్ శిధిలావస్థలో ఉన్నాయని అట్లాంటి పాఠశాలల బిల్డింగులను గుర్తించి డిస్మెటల్ చేసి నూతన భవనాలను నిర్మించాలని అదేవిధంగా తరగతులకు అనుగుణంగా టీచర్స్‌ను నియమించాలని పాఠశాలలో పరిశుభ్రత కోసం స్కాంవెంజర్స్‌లను నియమించాలని కొన్ని పాఠశాలలకు ప్రహరీ గోడలు కిటికీలకు జాలీలు కరెంటు సదుపాయాలు లేదా వాటర్ సదుపాయం వాష్రూమ్స్ సదుపాయం లేని పాఠశాలలు కూడా జిల్లా కేంద్రంలో ఉన్నాయని తక్షణం వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ చరణ్, పెండ్యాల అరుణ్, చిర్ర సాయి, పెండ్యాల రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ





వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి మండల పరిధిలోని సుమారు 200 లబ్దిదారులకు నేడు ఎర్రగట్టుగుట్ట %ఉశ్రీ% ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అనంతరం వ్యవసాయ శాఖ తరుపున రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని లబ్ది పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని, గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని, గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్న పేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు మహిళా సంఘాల ద్వారా అప్పు ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బ్యాంకు ఖాతాలు లేనట్లయితే తన సొంత ఖర్చులతో బ్యాంకు ఖాతాను తీసి ఇచ్చే విధంగా తోడ్పాటున అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

– వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు – రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కె.ఆర్, కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 03, ప్రజాజ్యోతి :** భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సదస్సును వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దరఖాస్తు చేస్తున్న తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు దరఖాస్తుదారు లతో ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడి సమస్యను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం లభించిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం జూన్ మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులను గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# మొదలైన భూభారతి రెవెన్యూ సదస్సు






**శాయంపేట జూన్ 3 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును మంగళవారం మండలంలో ని పత్తిపాక గ్రామంలో తాసిల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సదస్సును పరకాల ఆర్డిఓ నారాయణ సందర్శించి దరఖాస్తులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికున్న సమస్యలను దరఖాస్తు రూపంలో తీసుకొని వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు ఉండబడిన భూ సమస్యలను అధికారులకు దరఖాస్తు రూపంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఈ గ్రామంలో 153 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి దరఖాస్తుదారునికి రిసిప్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు ఏ సమస్యపై దరఖాస్తు చేసుకున్నారో వాటిని పరిశీలించి దరఖాస్తు పెట్టుకున్న వాళ్లకు మొదట నోటీసులు ఇచ్చి వారి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. భూ సమస్య ఉన్నవారు మరుసటి రోజు కూడా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రభావతి, ఆర్ఐలు రమేష్, రమేష్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి




– నకిలీ విత్తనాలను అరికట్టాలి –
రైతులందరికి ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి.
– రైతుల రుణాలు మాఫీ చేసి, కొత్త రుణాలను అందించాలి. :ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య డిమాండ్

**గూడూరు, జూన్, 03 ప్రజాజ్యోతి :** స్వామినాథన్ కమిషన్ సిపార్సులను అమాలు చేయాలనీ ఏఐకేఎంఎస్ మానుకోట జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలు అరికట్టాలని, రైతులందరికి ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని,రైతుల రుణాలు మాఫీ చేసి, కొత్త రుణాలు అందించాలని స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఐలయ్య మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని, అన్నదాతల ఆదాయం తగ్గుతూ అప్పులు పెరిగి, దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు నాలుగు లక్షలకు చేరుకొని ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. అదేవిదంగా మోడీ పాలనలో 2014 నుండి 2024 వరకు గడిచిన 10 సంవత్సరాలలో రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. వ్యవసాయ కుటుంబాల సగటు ఆదాయం నెలకు 10,218 కాగా,అందులో వ్యవసాయ పంటల నుండి 3,798 వస్తున్నదని,అంటే రోజు రోజుకు ఐదుగురు కుటుంబ సభ్యులకు సగటున 27 రూపాయలు మాత్రమే ఆదాయం వస్తుందని,2019లో జరిగిన 77 వ జాతీయ నమూనా సర్వే నివేదిక పేర్కొన్నదని అన్నారు.ఇప్పటికి పదివేల ఆదాయం కూడా రాని కుటుంబాలు 87శాతం ఉన్నాయని,ఐదు ఎకరాల లోపు వ్యవసాయ కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రపంచ బ్యాంకు ప్రామాణికత ప్రకారం రోజురోజుకు 2.15 డాలర్లు అంటే నెలకు పదివేల లోపు ఉన్న వారంతా దరిద్రరేఖకు దిగువ ఉన్నవారేనని, రైతాంగంలో 87శాతం మంది దారిద్రంలో మగుతున్నారని, ఈదుస్థితికి ప్రభుత్వ విదానాలే ప్రధాన కారణమని వ్యవసాయ రంగం పట్ల పక్షపాతం వివక్షత కొనసాగుతుందని అన్నారు. రైతాంగానికి వ్యవసాయ రంగం లాభసాటిగా లేనందున వ్యవసాయం విడిచి తక్కువ వేతనాలకు పరిశ్రమలకు వెళుతున్నారని,ప్రపంచ బ్యాంకు ప్రపంచ వాణిజ్య సంస్థల విధానాలు కార్పొరేట్ల బహు ళజాతి కంపెనీల ప్రాబల్యం దోపిడిని పెంచేశా యని,ఆ విధానాలు వ్యవసాయాన్ని బలిపెట్టి కార్పొరేట్లకు ఆదాయం పెంచే విధానాలను పాలకవర్గాలు అనుసరిస్తున్నాయని, రైతులకు సుదీర్ఘకాలంగా మద్దతు ధర లభించడం లేదని, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులకు వచ్చే ఆదాయానికి పొంతన ఉండటం లేదని, ఉత్పత్తి ఖర్చులకు తగ్గట్టుగా వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు పెరగడం లేదని,బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా అన్ని రాష్ట్రాలు ప్రతిపాదించిన ధరలను పక్కనపెట్టి, మోడీ ప్రభుత్వం ధరలను నిర్ణయిస్తుందని, ఇదీ రైతులకు గిట్టుబాటు ధరగా ఉండడం లేదని, ఉత్పత్తి ఖర్చులు అంచనా వేసే విధానం లోపభూయిష్టంగా ఉందని, కనీస మద్దతు ధర ఎంఎస్పి కి చట్టబద్ధతపై తప్పుడు వాదన లు వినిపిస్తున్నదని,రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తున్నదని, ఎంఎస్పీకి గ్యారెంటీ చట్టం తెస్తే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని వాదించే వారు. గత పది సంవత్సరాలలో కార్పొరేట్లకు మాఫీ చేసిన 14.63 లక్షల కోట్ల గురించి ఎందుకు మాట్లాడాలని వారన్నారు. 2019 నుండి కార్పొరేట్లకు ఏడాదికి ఇస్తున్న పన్ను రాయితీ 1.5లక్షల కోట్లను ఎందుకు దాటవేస్తున్నారని వారు ప్రశ్నించారు. అడ్డగోలుగా పన్నులు పెంచి, ధరలు పెంచితే దానిపై ఎందుకు నోరు మెదపరని వారు ప్రశ్నించారు. దేశ జిడిపికి 16శాతం అంటే 70 లక్షల కోట్లు అందించే అన్నదాతలకు దానిలో కనీసం నాలుగోవంతు కూడా వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని, దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకొనుటకు పాలకవర్గాల కార్పొరేట్ల అనుకూల విధానాలను తిప్పే సమయం ఆసన్నమైనదని, దేశవ్యాప్తంగా బలమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్జి లింగన్న, కొట్టెం అచ్చన్న,ఆడూరి వెంకన్న,కొట్టెం సమ్మన్న,కొట్టెం వజ్జన్న,లక్ష్మయ్య,సునీల్, ఎల్లయ్య,శ్రీను,దారం సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

– ఇందిరమ్మ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్లు – వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 03, ప్రజాజ్యోతి :** ఇందిరమ్మ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ఆవరణలో వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను గెలిపించిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తానని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఐనవోలు మండలంలోని వివిధ గ్రామాల్లో చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 336 మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు రెండు రోజుల్లో ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోసుకోవాలన్నారు. ఈ సందర్భంగా టెస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు ప్రభుత్వం ఇచ్చే ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో విద్యాలత, గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్, స్థానిక తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు, వివిధ గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.


# మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 03, ప్రజాజ్యోతి :** మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు మంగళవారం రోజున గులాబీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాగా ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్లు మర్రి యాదవ్ రెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, ఉడతల సారంగపాణి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సీనియర్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి, నయిామొద్దీన్, నార్లగిరి రమేష్, సల్వాజి రవీందర్ రావు, బుద్దె వెంకన్న, దూలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పరకాల రూరల్ కమిటీ ఎన్నిక

ప్రకటించిన రూరల్ అధ్యక్షుడు రాజ్ కుమార్



**పరకాల, జూన్ 03, ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ పరకాల రూరల్ మండల కమిటీని జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆదేశానుసారం మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా సంతోష్ రావు,మధుకర్ రెడ్డి, పద్మ, భాస్కర్. ప్రధాన కార్యదర్శులుగా రాజేందర్ రావు, నరసయ్య, కార్యదర్శులుగా స్వప్న, నరేష్, వసంత, మల్లారెడ్డి, కోశాధికారిగా లింగయ్యతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి 35 మందిని మండల కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

# దామెర మండల బీజేపీ ఉపాధ్యక్షురాలుగా 'శ్రీలత'



**దామెర, జూన్ 03 (ప్రజాజ్యోతి):** దామెర మండల బీజేపీ ఉపాధ్యక్షురాలుగా కొగిల్వాయి గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీలత గౌడ్ ను నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల రాజుకుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకుర్తి శ్రీలత గౌడ్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్షులు రాజుకుమార్, డాక్టర్ కాళీప్రసాద్, హనుమకొండ జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి, దామెర మండల మాజీ అధ్యక్షులు జంగిలి నాగరాజు లకు ధన్యవాదములు తెలియజేసారు. ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 9వ వార్డు సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం



**పరకాల, జూన్ 03, ప్రజాజ్యోతి :** పరకాల పట్టణంలో 9వ వార్డులో డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్ కు మంగళవారం 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో కాలనీవాసులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి మాట్లాడుతూ గతంలో పరకాల పట్టణంలోని శ్రీనివాస కాలనీ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు గురయ్యామని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యేతో మొరపెట్టుకుంటే దామరచెరువు మత్తడి కాల్వ నిర్మాణం చేపట్టామని దానిలో చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారు చెత్తాచెదారం వేయడంతో మత్తడి కాలువ పూడికతో డ్రైనేజీ నీళ్లు పోకుండా ఉందని, దానిని మున్సిపల్ కమిషనర్ చెత్తాచెదారంతో ఉన్న మత్తడి కాలువను క్లీన్ చేయాలని కోరారు. అదేవిధంగా సైడ్ డ్రైనేజీలను కూడా త్వరగా పూర్తి గా క్లీన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర వెంకటేశ్వర్లు, వావిలాల రాజయ్య, సామల బిక్షపతి, రమేష్, శ్యామ్, వెంకట్రాజం, బిక్షపతి యాదవ్, శ్రీనివాస్, సుధీర్, రాజన్న, పవన్, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



**హసన్ పర్తి, జూన్–03(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల కేంద్రం లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా హసన్‌పర్తి బస్టాండు లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, సీనియర్ నాయకులు బోడ యుగంధర్, దికొండ బిక్షపతి, వల్లాల గణేష్ గౌడ్, డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, నేదునూరి కుమారస్వామి, గౌరిశెట్టి కృష్ణమూర్తి, తోట కృష్ణమూర్తి, మారం సుధాకర్, కేదాసి రాకేష్, నలిగేటి సాంబయ్య, ఆరేపల్లి శ్రావణ్, పుల్ల నరేష్, వేల్పుల సాయి యాదవ్, అప్పుల కుమారస్వామి, పెద్దమ్మ సమ్మక్క, తలకొక్కుల మల్లయ్య, వేల్పుల తిరుపతి, వేల్పుల రమేష్, నల్ల కిరణ్, కాజీపేట అన్నమాచార్య,దాది నాగరాజు, చెంగెల్లి నరేష్, పోరండ్ల శ్రీకాంత్,గుడికందుల శివ సాయి,జల్లి వరుణ్ సందేశ్ పాల్గొన్నారు.

# ధ్యానంతో మానసిక ప్రశాంత, శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ కోఆర్డినేటర్ ఎం శారద,



**శాయంపేట జూన్ 3 ప్రజా జ్యోతి :** ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ కోఆర్డినేటర్ ఎం శారద అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ హై స్కూల్ లో శ్రీరామ చంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వారి అధ్వర్యంలో మంగళవారం ఉచిత యోగ, ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ, ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. మనిషి తన శరీరాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉంచుకునేందుకు స్నాన పానాధులు ఎలా అవసరమో మనసుని హృదయాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛంగా ఉంచుకునేందుకు ధ్యానం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతాయని తెలిపారు. మొదటిరోజు 50 మంది యోగ, ధ్యాన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అచ్చయ్య, రమేష్, రాంబాబు, సత్యనారాయణ, సుధాకర్, సురేందర్ పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్తో ఎనిమిది లక్షల మేర ఆస్తి నష్టం



**భీమదేవరపల్లి జూన్ 3 ప్రజా జ్యోతి :** షార్ట్ సర్క్యూట్తో ఎనిమిది లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని అనిల్ సర్వీసింగ్ సెంటర్ లో షార్ట్ సర్క్యూట్తో సోమవారం అర్ధరాత్రి చెలరేగిన మంటలతో ఎనిమిది లక్షల మీద ఆస్తి నష్టం వాటిల్లు నట్టు బాధితుడు శ్రీ రామోజ్ అనిల్ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుచేసి బైక్ కార్ రిపేరింగ్ చేసే విధంగా ఒక సర్వీస్ సెంటర్ ను హనుమకొండ రోడ్డుకు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న తరుణంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దుకాణంలో ఉన్న కంప్రెసర్ మిషన్, సర్వీసింగ్, త్రీ ప్రెస్ మీటర్, వాకింగ్ క్లీనర్ బ్లోయర్స్ తో పాటు ఇటీవల కొన్న సామాగ్రి వస్తువులన్నీ అగ్నికి ఆహుతి అయిందని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఏ-1 బ్లడ్ డొనేషన్ కోదాడ ఆధ్వర్యంలో మరోసారి రక్తదానం

కోదాడ టౌన్, జూన్ 3 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ రక్తదానం ప్రాణదానం తో సమానం అని ఏ-1 బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు నజీర్ అన్నారు ఈరోజు హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న జెర్రిపోతుల గూడెం గ్రామనికి చెందిన రణబోతు నరేందర్ రెడ్డి యొక్క తల్లి కలమ్మ కు ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ అవసరం పడగా వారు ఏ-1 బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపకులు నజీర్ ను సంప్రదించగా వారు స్పందించి వారి గ్రూపులో సభ్యుడైనటువంటి జెర్రిపోతుల గూడెం షేక్ గోరె సాబ్ ఫోన్ చేయగా నేనిస్తానని ముందుకు రావడం తో



రక్తదానం చేయించినట్లు తెలిపారు నజీర్ ప్రమాదం లో గాయపడిన వారికీ ఆపదలో ఉన్న వారికీ చాలా మందితో రక్తదానం చేఇంచి ప్రాణదాతగా నిలిచామన్నారు బ్లడ్ అవసరం ఉన్న వాళ్ళు ఎవరైనా సరే నజీర్ ని సంప్రదిస్తే 9989197468 తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమం గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ జూన్ 3 (ప్రజా జ్యోతి ) : దేవరకొండ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలును



200 కోట్ల అంచనా వ్యాయంతో దేవరకొండ నియోజకవర్గానికి మంజూరు చేసిన సందర్భంగా మంగళవారం రోజున ఎమ్మెల్యే బాలు నాయక్ మరియు సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడిన గిరిజన ప్రాంతం పై ఎల్లప్పుడూ ఇలాగే సహాయ సహకారాలు అందించాలని మరియు రావాల్సిన నిధులు వివిధ ప్రాజెక్టుల గురించి మాట్లాడినట్లు వివరించారు. దీనికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందని తెలిపారు.

## భూభారతిపై సదస్సు

నడిగూడెం, జూన్ 3, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామం లో మంగళవారం నాడు భూభారతి సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పాల్గొని




వారి భూసమస్యల గురించి సంబంధిత అధికారులుకు దరఖాస్తులు అంద చేశారు. ఈ సమావేశం లో స్థానిక మండల తహసీల్దార్ సరిత పాల్గొన్నారు. భూ సమస్య దరఖాస్తులు 38 వచ్చాయని వివరించారు. దరఖాస్తు ల ఆదారంగా భూ సమస్య లు పరిష్కారం చేస్తాము అన్నారు. ఈ సమావేశం లో గ్రామ కార్యదర్శి ప్రవళిక మాజీ ఎం పి పి వెంకటేశ్వర్లు సి పి యమ్ నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

నడిగూడెం ,జూన్ 3, ప్రజా జ్యోతి: మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహిస్తున్న సమ్మర్ కబడ్డీ శిక్షణలో శిక్షణ పొందుతున్న 20 మంది





విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు ఎండి మౌలానా మంగళవారం ఉదయం విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకు శిక్షణ శిబిరాలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి జాని మియా, నిరంజన్ రెడ్డి, వి ఎల్ ఎన్ చారి, కోచ్ నాగేశ్వరరావు, బెల్లంకొండ సత్యనారాయణ, విజయ రామారావు, విరయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చెన్నకేశ్వర స్వామి వార్షికోత్సవానికి శాశ్వత విరాళం అందజేసిన బూరుగు ఫ్యామిలీ

హాలమన్నపేట జూన్ 3 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవానికి శాశ్వత నిధిలో భాగంగా రామన్నపేట పట్టణానికి చెందిన బూరుగు లింగయ్య - లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బూరుగు దశరథ, బూరుగు వెంకటేశం, కుటుంబ సభ్యులుహాచెన్నకేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, కమిటీ సభ్యులకు 20వేల రూపాయలను విరాళంగా అందజేశారు. చెన్నకేశ్వర స్వామి ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణ్ ఉత్సవానికి ఈ శాశ్వత విరాళం ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలిపారు. కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, సభ్యులు గోదాసు సుగ్రీవులకు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రతి దేవాలయంలో నిర్వహించే అన్నదాన, ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా శాశ్వత నిధులను ఏర్పాటు చేశామని, చెన్నకేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాలకు ఉపయోగపడే విధంగా



శాశ్వత నిధిని ఏర్పాటు చేయతలి పెట్టామని అందులో భాగంగా బూరుగు లింగయ్య - లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మొదటి విరాళంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి రాధా కిషన్, గంజి నరేష్, సోమనరసింహ చారి (సుచిత్ర) గోపాల్, మునీశ్వర్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఖబరస్థాన్ ను శుభ్రం చేసి మౌలిక వసతులు కల్పించాలి

కోదాడ టౌన్, జూన్ 3 ( ప్రజా జ్యోతి): బక్రీద్ పండుగ సమీపిస్తున్నందున ముస్లింల స్మశాన వాటిక (ఖబరస్తాన్) లో పెరిగిన పిచ్చి కంపచెట్లను తొలగించి శుభ్రం చేయాలని ఖబరస్తాన్ ఆడహాక్ కమిటీ ఇన్చార్జ్ ఎండి. అతహర్ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ రాబిన్ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజున ముస్లింలు చనిపోయిన వారి తల్లిదండ్రులు, బంధువుల సమాధుల వద్ద ప్రార్థనలు చేసేందుకు వస్తారని వెంటనే మున్సిపల్ అధికారులు ప్రతి సంవత్సరం మాదిరిగానే స్మశాన వాటికలో వీధిదీపాలు, త్రాగునీరు, మురికి




కాలువను శుభ్రం చేసి మౌలిక వసతులు కల్పించవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో ఖబరస్తాన్ అడాహక్ కమిటీ ఇన్చార్జ్ ఎండి అతాహార్, షేక్ మహిముద్, షేక్ జానీ, షేక్ శారు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీవో వేణు మాధవ్

తుంగతుర్తి, జూన్ 3,(ప్రజా జ్యోతి): భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో వేణు మాధవ్ సూచించారు. మండల పరిధిలోని గానుగబండ, కేశవపురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆర్డీవో పాల్గొనీ రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని ఆర్డీవో స్పష్టం చేశారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం



క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని ఆర్డీవో సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ హెల్ప్ డెస్క్ జనరల్ టెస్టుల వద్ద సదుపాయాలు సిబ్బంది పనితీరును ఆర్డీవో పరిశీలన జరిపి పలు సూచనలు ఆర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తులు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దయానందం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కాలేజ్‌లో ఖాళీలు

చింతలపాలెం, జూన్ 3 (ప్రజా జ్యోతి) : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కాలేజ్ (ఇంగ్లీష్ మీడియం)లో గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఎంపిహెచ్‌డబ్ల్యూ, సీఈసీ గ్రూపుల్లో జూనియర్ లెక్చరర్ గెస్ట్ పోస్టులకు అర్హత ఉన్న మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్టు



విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంఎస్ సి, బీఈడీ అర్హత కలిగి ఉండాలని. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు తెలుగు %-% 1, ఇంగ్లీష్ %-% 1, సివిక్స్ %-% 1, ఎకనామిక్స్ %-% 1, కామర్స్ %-% 1, నర్సింగ్ %-% 1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని, జూన్ 4 నుండి జూన్ 7 వరకు కాలేజీ స్పెషల్ ఆఫీసర్ కు దరఖాస్తుల సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు స్పెషల్ ఆఫీసర్ టీ. ప్రసన్న సంప్రదించాలని విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ సూచించారు.

## స్వాధీనం చేసుకున్న వాహనాలకు ఈనెల 5 న వేలం

తుంగతుర్తి,జూన్ 3, (ప్రజా జ్యోతి): తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎక్సైజ్ క్రైమ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలకు ఈనెల 5 న తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్



కార్యాలయంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ వేలం పాట జిల్లా ఎక్సైజ్ అధికారి సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే ఆసక్తిదారులు ధరావత్ సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు.వేలం పాటలో హీరో హెూండా, టీవీఎస్,బజాజ్ కంపెనీలకు సంబంధించి 20 కి పైగా వివిధ ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటలు పాల్గొనే ఆసక్తిదారులు వాహనాలను తనిఖీ చేసుకొని సకాలంలో హాజరై వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## హద్దు దాటి ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

### జన సంచారంలో పుట్టినరోజు వేడుకలు నిషేధం
### అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం
### కోదాడ పట్టణ సీఐ శివశంకర్ హెచ్చరిక

కోదాడ టౌన్, జూన్ 3 (ప్రజా జ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో వ్యక్తిగత ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ యువకులకు ఉద్బోధించారు. సోమవారం రాత్రి కోదాడలోని ఓ దాబాలో మిత్రుని పుట్టిన రోజు సందర్భంగా కొందరు యువకులు వేడుక నిర్వహించారు.



దాబా బయటకు వచ్చి విచ్చలవిడిగా చిందులేస్తూ అల్లరి చేస్తున్న కొందరు యువకులకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. పుట్టిన రోజు వేడుకను ఇంట్లో అమ్మ,నాన్నలు, తోబుట్టువులతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన యువకులను హెచ్చరించారు.

## భూ సమస్యలనుపరిష్కరించేందుకే భూభారతి చట్టం

### ఆర్డీవో సూర్యనారాయణ

కోదాడ టౌన్ ,జూన్ 3 ( ప్రజా జ్యోతి): భూ సమస్యలను పరిష్కరించేందు కే ప్రభుత్వం భూభారతి చట్టం



జఅమల్లోకి తెచ్చిందని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో సదస్సుల్లో అధికారులకు అందించాలన్నారు. అర్జీలు పెట్టుకున్న రైతుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. కోదాడ మండలం లో వారం రోజులపాటు గ్రామ గ్రామాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట తాసిల్దార్ వాజిద్ అలీ, ఆర్ ఐ లు రాజేష్, జగదీష్, నాయకులు ఇర్ల సీతారాంరెడ్డి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, ఇర్ల నారపరెడ్డి, బండి చిన్నకోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు లు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్ ఆదేశాలు

తుంగతుర్తి, జూన్ 3,(ప్రజా జ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్ సూచించారు.తుంగతుర్తి మండలంలోని గొట్టిపర్తి వెంపటి గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్లను మంగళవారం కలెక్టర్ తేజస్ ఆకస్మికంగా పరిశీలించి అక్కడ ఉన్న రైతుల తో మాట్లాడారు. వెంపటి



గ్రామంలోని ఐకెపి కేంద్రం నుండి సుమారుగా13,596 క్వింటాల ధాన్యాన్ని కొనడం జరిగిందని, ఇంకా సుమారుగా 3వేల బ్యాగులు ఎగమతి చేయడం జరుగుతుందని సెంటర్ ఇన్చార్జి సిసి రామయ్య కలెక్టర్ కు వివరించారు. అనంతరం గొట్టిపర్తి ఐకెపి సెంటర్ ను పరిశీలించారు. ఇప్పటివరకు 17వేల కింటాలు ధాన్యం కొనడం జరిగిందని ఇంకా సుమారుగా 5 వేల బ్యాగులు ధాన్యం సిద్ధంగా ఉన్నాయని సెంటర్ ఇంచార్జ్ లత కలెక్టర్ కు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వెంట వెంటనే లారీలను పంపి ఎగుమతి దిగుమతులు సకాలంలో జరిగేటట్టుగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ పి డి వీవీ అప్పారావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిఎస్ఓ రాజేశ్వరరావు, తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేష్ కుమార్,ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సంస్థాన్ నారాయణపురం, జూన్ 03, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ మన్నె నర్సిరెడ్డిలు కోరారు. మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సులు మండలంలోని గుడిమల్కాపురం, కొత్తగూడెం గ్రామాలలో ప్రారంభమయ్యాయి. గుడిమల్కాపురం గ్రామంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. అనేక భూ సమస్యలకు ఆ చట్టంలో పరిష్కారం లభించలేదన్నారు. అందుకే



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం భూ భారతి చట్టాన్ని తెచ్చారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో భూ భారతి చట్టం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈనెల 20వ తారీకు వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో అధికారులు ఈ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. సాదా బైనమాలకు ఈ చట్టంలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మన్నె శ్రీనివాస్ రెడ్డి, కొరిమిద్దె గోపాల్, ఉడుగు సందీప్ గౌడ్, సయ్యద్ సాహెబ్, పల్లె నాగరాజు, ఏనుగు రఘుపతి రెడ్డి, చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

కోదాడ టౌన్ ,జూన్ 3 ( ప్రజా జ్యోతి): మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోదాడ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ ముందు మంగళవారం హాజరు పరచగా నలుగురికి జైలు శిక్ష. ఒక్కొక్కరికి 2000/- జరిమానా మరొక వ్యక్తికి 2,000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోదాడ పట్టణ సీఐ



శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం... డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా పట్టుపడ్డారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తుల మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి 2,000 జరిమానాలతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అదేవిధంగా కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు మద్యం చేయించి వాహనాలు నడుపుతున్న క్రమంలో వారిని పట్టుకొని కోర్టులో హాజరపరచగా ఇద్దరికీ 2,000 జరిమానాలతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు మరొక వ్యక్తికి 2,000 జరిమానా విధించినట్టు తెలియజేశారు.

## తాటి చెట్టు పై నుండి పడిన గీత కార్మికుడికి తీవ్రగాయాలు

తుంగతుర్తి, జూన్ 3, (ప్రజా జ్యోతి): తాటి చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కింద పడడంతో గీత కార్మికుడికి తీవ్ర



గాయాలైన సంఘటన మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు పంజాల సోమయ్య సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు వెన్నుపూస చేతులు విరగడంతో అపస్మారక స్థితికి చేరుకోవడంతో బంధువులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించి చికిత్స చేయిస్తున్నట్లు బంధువులు తెలిపారు. ప్రస్తుతం బాధితుడు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు.

# మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శిగా డోంగ్లి శ్రీనివాస్




(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ జూన్ 3. తెలంగాణ మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి నిజాంబాద్ జిల్లాల ఇన్చార్జిగా నన్ను నియమించినందుకు కుల బంధువులకు కుల పెద్దలకు మరియు మా అక్క చెల్లెళ్లకు నా యొక్క కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మన హక్కుల కొరకు గత కొన్ని సంవత్సరాలుగా మన మున్నూరు కాపు కార్పొరేషన్ గురించి ఎన్నో విధాలుగా కొట్లాడుతూనే ఉన్నాము కానీ ఏమైపోయింది ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎందరు సీఎంలు మారినా మన మున్నూరు కాపులను మోసం చేస్తూనే ఉన్నారు మరి ఇదే విధంగా మన కుల పెద్దలు రాజకీయ నాయకులు మీటింగ్లు పెట్టుకుంటు కుల సంఘాలను మోసం చేస్తూనే ఉంటారా.. గత రెండు సంవత్సరాల నుంచి కార్పొరేషన్ ప్రకటించినట్లు ప్రకటించి కాలయాపన చేస్తున్నారు మరి మే నెలలో 10 లక్షల మంది తో మీటింగ్ పెడతామని రాజకీయ నాయకులు తీర్మానం చేశారు. ఎక్కడ 10 లక్షల మంది మీటింగు ఎక్కడ పోయింది, మరి ఎందుకు ఈ కుల సంఘాలను మోసం చేస్తున్నారన్నారు అదేవిధంగా మంత్రివర్గ విస్తరణలో మున్నూరు కాపు బిడ్డకు మంత్రిపదవి చేయాలని తీర్మానం చేశారు కానీ దాని గురించి ఇప్పటివరకు ఎ లాంటి ఆలోచన లేకపోవడం శోచనీయం ఇలాంటి మీటింగ్లు పెట్టి కుల సంఘాలను తప్పుదోవ పట్టించకండి ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు రేపు జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మున్నూరు కాపు బిడ్డకు మంత్రి పదవి ఇవ్వాలి మరియు మున్నూరు కాపు కార్పొరేషన్ విధివిధానాలు ప్రకటించాలి లేని ఎడల యావత్ తెలంగాణ మున్నూరు కాపు కుల బంధువులందరూ ప్రభుత్వాన్ని నిలదీయాలనీ అన్నారు .ఇప్పుడు లేకపోతే ఇంకెప్పుడు మన హక్కులను సాధించుకోలేమనీ ఇది మన భావితరాలకు పునాదిరాయిలా ఉండాలన్నారు దయచేసి మన మున్నూరు కాపు కుల బంధువులు అన్నదమ్ములు అక్క చెల్లెలు అందరూ గమనించలని ఆయన కోరారు.

# నీటిలో మునిగిన ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యం





ఎల్లారెడ్డి జూన్- 3(ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ గ్రామ శివారులోని నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్లో నిన్న ముగ్గురు యువకులు గల్లంతైన విషయం తెలిసిందే. ఈ సంఘటనలో మధుకర్ గౌడ్(18), ఐతే నవీన్ (21) హర్ష వర్ధన్ (17)అనే ముగ్గురు యువకుల మృతదేహాలు మంగళవారం మధ్యాహ్నం వరకు లభించాయి. ఉదయం 8 గంటలకు మధుకర్ గౌడ్, ఉదయం 11:30 గంటలకు నవీన్, మధ్యాహ్నం ఒంటిగంటకు హర్షవర్ధన్ లను మృతదేహాలను గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను బయటకు తీశారు. లభ్యమైన యువకుల మృతదేహాల వద్ద తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ఘటన అక్కడివారిని కలచివేసింది. ముగ్గురి యువకుల మృతదేహాలను పోలీసులు ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

### త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 3. మంగళవారం మాచారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి మంజూరి పత్రాలు అంద చేసినారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇండ్ల నిర్మాణం పత్రాన్ని కలెక్టర్ లబ్ధిదారులు పిట్టల రాధిక కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడి.విజయపాల్ రెడ్డి, ఎంపీడీవో, తాసిల్దార్, మరియు స్పెషల్ ఆఫీసర్ దీపాసింగ్ ఏఈ హా సింగ్ ప్రజలు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 3. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.మంగళవారం మాచారెడ్డి కేంద్రంలో గజ్యా నాయక్ తండాలో రైతు వేదిక నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు సుమారు 100 మంది రైతులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) విక్టర్, ఆర్డీఓ కామారెడ్డి వీణ, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, తహసీల్దార్లు సరళ, ఎంపీడీవో,ఎస్సై అనిల్, వ్యవసాయ అధికారి పవన్ ఎఫ్ ఆర్ ఓ దివ్య , అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన పథకం లబ్దిదారులకు కిట్లు పంపిణి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 03. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద లబ్ధి పొందిన లబ్ధిదారులకు కిట్లు పంపిణీ చేయడంజరిగింది భారత ప్రధాని నరేంద్ర మోడీ కులవృత్తులను ప్రోత్సహించడానికి కొరకు వారికి వారం రోజులు ఉచిత శిక్షణ ఇచ్చి వృత్తిపరమైన పరికరాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు బాన్సువాడ పోస్ట్ ఆఫీస్ లో కుల వృత్తులకు సంబంధించిన పరికరాలను ఉచితంగా అందించడం జరిగింది అంతేకాకుండా శిక్షణ పొందిన వారికి ఆర్థికంగా బలోపేతం కావడానికి నరేంద్ర మోడీ వ్యక్తిగత లోన్లు కూడా ఇవ్వడం జరుగుతుంది నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రకాల కుల వృత్తుల ప్రజల కొరకు పనిచేస్తుందని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ చీకట్ల రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిని కబ్జా చేసినట్లు ఆరోపణ

– రెవెన్యూ సదస్సులో బాధిత కుటుంబం ఫిర్యాదు



రాజంపేట జూన్ 3 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రానికి చెందిన కుర్దిడా బేగం పేరిట ఉన్న సర్వే నంబర్ 535లోని 16 గుంటల పట్టా భూమిని స్థానిక బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ, సొసైటీ వైస్ చైర్మన్ ఆమెదాల రమేష్ అక్రమంగా కబ్జా చేసినట్టు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. మంగళవారం మండలంలో నిర్వహించిన భూభారత్ రెవెన్యూ సదస్సులో బాధితురాలి కుమారుడు కాజా అయ్యుబ్ హుస్సేన్ అధికారులను కలిసి ఈ అంశాన్ని లేఖ ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ, తల్లి కుర్దిడా బేగంతో కలిసి ఉపాధి కోసం హైదరాబాద్కు వెళ్లిన సమయంలో, రమేష్, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ధరణి పోర్టల్లో భూమి వివరాలను తర్వాత తాను అనుకూలంగా మార్పించుకొని భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ధరణి పోర్టల్లో తమ పేర్లను తొలగించడంలో రాజకీయ కుట్ర ఉన్నట్టు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. తమ హక్కును నిరూపించేందుకు పాత పహానీలు, ఇతర భూ రికార్డులను అధికారులకు సమర్పించినట్టు తెలిపారు. "మా కుటుంబానికి సంబంధించిన 16 గుంటల భూమిపై మా పూర్తి హక్కు ఉంది. అధికారులు తక్షణమే స్పందించి, మళ్లీ మా పేరుపై పట్టా నమోదు చేయాలి," అని కాజా అయ్యుబ్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెల్ల చంద్రం, ఆమెదాల సురేష్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపు కోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

– సోషల్ మీడియాలో వచ్చే వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర






కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 3. బక్రీద్ పండుగను శాంతియుతంగా,మత సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు.మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్, పశుసంవర్ధక, రెవెన్యూ,రవాణా,మున్సిపల్ కమిషనర్స్ ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం జరిగింది.బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం మరియు , బందోబస్తు నిర్వహణ ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్టులను ఏర్పాటుచేయాలని పోలీసుశాఖను సూచించారు. గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్ శాఖ తరఫున చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లకు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు.సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాలో పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి విక్టర్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ఆర్డీవో వీణ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి,మున్సిపల్ కమిషనర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా విత్తనాల పంపిణీ

– ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు నాణ్యమైన వరివిత్తన చిరు సంచులు



రాజంపేట జూన్ 3 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలంలోని రైతు వేదిక ప్రాంగణంలో రైతులకు వరివిత్తన చిరు సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి వరి, మొక్కజొన్న విత్తనాల చిన్న సంచులు అందజేశారు. ఈ రైతులు ఆయా విత్తనాలను ప్రయోగాత్మకంగా సాగుచేసి, వచ్చిన పంటను విత్తనంగా మార్చి, తమ గ్రామంలో మిగిలిన రైతులకు తక్కువ ధరకు అందించాల్సి ఉంటుంది. ఈ విధంగా నాణ్యమైన విత్తనాలు గ్రామ స్థాయిలోనే సిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమం ప్రోత్సహించనున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆర్. తిరుమల ప్రసాద్, కామారెడ్డి ఏడీఏ అపర్ణ, మండల వ్యవసాయ అధికారి శృతి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. అధికారులు రైతులకు ఈ కార్యక్రమం ప్రయోజనాలను వివరించి, విత్తనాల నాణ్యత మరియు భవిష్యత్ వ్యవసాయ దిశలపై అవగాహన కల్పించారు.

## నిరుపేదలకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి

కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్



రెంజల్, జూన్ 03(ప్రజాజ్యోతి ): రెంజల్ మండల కేంద్రంలోని వీరన్న గుట్ట తాండ గ్రామానికి చెందిన లబ్దిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరన్న గుట్ట తండా గ్రామానికి చెందిన లబ్దిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన అరవై వేల రూపాయల చెక్కును బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావిదోద్దీన్, వీరన్నగుట్ట తాండ మాజీ సర్పంచ్ గణేష్, కంఠం గంగారాం, రాంచందర్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరన్న గుట్ట తండా గ్రామానికి చెందిన లబ్దిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన అరవై వేల రూపాయల చెక్కును బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావిదోద్దీన్, వీరన్నగుట్ట తాండ మాజీ సర్పంచ్ గణేష్, కంఠం గంగారాం, రాంచందర్,తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ధర్పల్లి, జూన్ 03,(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని దుబ్బాక గ్రామానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ 14 లక్షల చెక్కులను 21 మంది లబ్ధిదారులకు గ్రామ శాఖ అధ్యక్షుడు గాదరి పోతన్న పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు పోతన్న మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందుతుందని ఆయన అన్నారు.21 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశామని ఆయన తెలిపారు .రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కృషి ద్వారా సీఎం సహాయ నిధి నుండి లబ్ధిదారులకు ఆదుకున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అర్జున్, కాంగ్రెస్ నాయకులు దోర్ల సంతోష్ రెడ్డి, పిప్పర ప్రశాంత్ గౌడ్, చరణ్, సాయి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ



నందిపేట్: జూన్ 03,(ప్రజా జ్యోతి) నందిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో "గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం" అనే కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి రెండు వరి వంగడాలు (%=ఙ%) మరియు ఒక పెసర పంట వర్షాభావం (%వీ-శూ%- 347) విత్తన కిట్లను పంపిణీ చేశారు. నాణ్యమైన విత్తనాల వాడకంతో దిగుబడులు 10 నుంచి 15 శాతం వరకు పెరుగుతాయని మండల వ్యవసాయ అధికారి జే. భవాని తెలిపారు. అదే విత్తనాన్ని సరైన ప్రక్రియలో 2–3 సంవత్సరాలు నిల్వ చేసుకుని తిరిగి వాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో %శూజూ% బలాపూర్ చైర్మన్ సిద్దాపురం మురళీధర్, %జఙీలూ% రుద్రూర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి ఎం. ప్రశాంతి, మండల వ్యవసాయ అధికారులు, %శూజూఙీ%లు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### జక్రాన్‌పల్లిలో నాణ్యమైన విత్తనాల

# పంపిణీ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోటపాటి



ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాద్ రూరల్ ఆర్ సి ఈరోజు "ప్రొ" జయశంకర్ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన " నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే కార్యక్రమంలో భాగంగా జక్రాన్ పల్లి రైతు వేదికలో మండలంలోని అన్ని గ్రామాల రైతులకు ఆర్ డి ఆర్ -1200 రకం వరి వంగడాన్ని మరియు పెసలు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఊరిలో 3గురు లేదా 5 గురు ఆదర్శ రైతులకు 10 కిలోల చొప్పున అందించడం జరిగింది. ఎకరాకు 35 క్వింటాళ్ల నాణ్యమైన దిగుబడి సాధించడం దీని ప్రత్యేకత. ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైతు నాయకులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం సలహా కమిటీ సభ్యులు కోటపాటి నరసింహం నాయుడు పాల్గొన్నారు రుద్రూర్ వ్యవసాయ విజ్ఞాన కేంద్రం అధిపతి డా" టి. అంజయ్య, మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి దేవిక, వ్యవసాయ శాస్త్రవేత్త రాకేష్ గారు, అర్గుల్ సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి మరియు మండల ఏవో లు పాల్గొని, విత్తనాలను రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటపాటి మాట్లాడుతూ రైతు ఎప్పటికప్పుడు మన జిల్లాలోని రుద్రూర్ పరిశోధన కేంద్రం మరియు రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం లను సందర్శించి కొత్త కొత్త పరిశోధన ఫలితాలను తెలుసుకొని తమ తమ వ్యవసాయ క్షేత్రాలలో పండించి, అధిక దిగుబడిని సాధించాలని రైతులను కోరారు. కార్యక్రమంలో డా అంజయ్య, శ్రీమతి దేవిక, మరియు సొసైటీ చైర్మన్ గంగారెడ్డి ప్రసంగించి తగిన సూచనలు చేశారు.

# ట్రిబుల్ ఆర్ లో భూమి పోతుందని ఆగిన పేద గుండె

- గుండెపోటుతో దివ్యాంగుడైన రైతు బిక్షపతి మృతి
- బాధితుడికి న్యాయం చేయాలని రోడ్డెక్కి ధర్నా
- గంటపాటు ధర్నా నిలిచిన వాహనాలు
- తహశీల్దారు హామితో ధర్నా విరమణ
- నాడు తల్లి నేడు తండ్రి మృతితో అనాధలైన చిన్నారులు
- పిల్లలకు న్యాయం చేయాలని గ్రామస్తుల డిమాండ్
- ట్రిబుల్ ఆర్ వేరే చోట నుండి మార్చాలని బాధిత రైతుల డిమాండ్

మర్కూక్, జూన్ 03(ప్రజాజ్యోతి): ట్రిబుల్ ఆర్ లో భూమి పోతుందని దిగులుతో దివ్యాంగుడైన రైతు గుండె ఆగిపోయింది.. నాడు తల్లి..నేడు ఇద్దరు ఆడ పిల్లలు అనాధలయ్యారు...బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిబుల్ ఆర్ బాధితులు, గ్రామస్తులు కలిసి మృతదేహంతో జగదేవపూర్ ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం నరసన్నపేట గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నరసన్నపేట గ్రామానికి చెందిన ఎంబరి బిక్షపతి (45) అనే దివ్యాంగుడు రైతు తనకున్న ఎకరం భూమి గ్రామము మీదుగా వెళ్లే ట్రిబుల్ ఆర్



భూసేకరణలో పోతుంది. గత 15 రోజుల క్రితం సంబంధిత అధికారులు బాధిత రైతుకు నోటీస్ ఇచ్చారు. అప్పటి నుండి రైతు ఉన్న భూమి ట్రిబుల్ ఆర్ లో పోతుందని మనోవేధనకు గురి అవుతూ, భవిష్యత్తు పిల్లల భవిష్యత్తు ఎలా అంటూ బాధపడుతున్నాడు. తన బాధను గ్రామంలో పలువురికి చెప్పుకుంటూ కంటతడి పెట్టారు. కాగా సోమవారం బాగానే ఉన్నా రైతు బిక్షపతి మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. బిక్షపతి మృతికి కారణం ప్రభుత్వమేనని, పిల్లలకు న్యాయం చేయాలని కోరుతూ ట్రిబుల్ ఆర్ బాధితులు, గ్రామస్తులు కలిసి జగదేవపూర్ ప్రధాన రోడ్డుపై ధర్నా చేపట్టారు. బిక్షపతి కుటుంబాన్ని ఆదుకోవాలని, చిన్నారుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రిబుల్ ఆర్ ను వేరే చోట నుండి మార్చాలని, కోట్లు పలికే భూములకు లక్షల నష్టపరిహారం ఇవ్వడం ఏమిటనీ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గంట పాటు ధర్నా చేయడం వల్ల వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న తహశీల్దారు ప్రవీణ్ రెడ్డి, ఎస్ఐ దామోదర్ లతో పాటు పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులతో మృతిగల కారణాలను తెలుసుకున్నారు. ధర్నాను సముదాయించే ప్రయత్నం చేయగా బాధితులు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని బైఠాయించారు. తహశీల్దారు ప్రవీణ్ రెడ్డి బిక్షపతి కుటుంబానికి న్యాయం చేస్తామని, కలెక్టర్ తో పిల్లలను కలిపించి న్యాయం చేస్తామని రాత పూర్వకంగా రాసి ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

అయ్యో బిడ్డలు...

గతంలో తల్లి..నేడు తండ్రి మృతితో ఇద్దరు అడపిల్లలు అనాధలుగా మారారు. మూడేళ్ల క్రితం తల్లి ఆకాల మరణం చెందారు. అప్పటి నుండి పిల్లల బాధ్యత దివ్యాంగుడైన బిక్షపతిపై భారం పడింది. పెద్ద కూతురు నిత్య ఐదో తరగతి, రిత్విక నాలుగో తరగతి చదువుతున్నారు. బాగోగాలు చూసే తండ్రి కూడా మృతి చెందడం వల్ల చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. నాన్న మమ్మల్ని ఆగం చేస్తివా..మాకు దిక్కు ఎవరూ అంటూ చిన్నారుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి. పిల్లలకు పూర్తి న్యాయం చేసే వరకు అండగా ఉంటామని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న బిక్షపతి చిన్ననాటి మిత్రులు అంత్యక్రియల కోసం రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. చిన్నారులకు అండగా ఉంటామని హామి ఇచ్చారు.



విషయం తెలుసుకున్న బిక్షపతి పదవ తరగతి చిన్ననాటి స్నేహితులు అంతక్రియల కోసం 20వేల రూపాయలు ఆర్థిక సంఘం అందజేశారు.

## ఘనంగా మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

జగదేవపూర్ : జూన్ 03(ప్రజాజ్యోతి) మండల కేంద్రమైన జగదేవపూర్ లో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే హరీశ్ రావు పేరు పై ప్రత్యేక పూజలు.



నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేషం గౌడ్, ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్ రంగారెడ్డి, గజ్వేల్ ఎఎంసీ వైస్ ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బుద్ద నాగరాజు, స్థానిక మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ కొండపోచమ్మ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్,ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షులు కావ్య ధర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కరమే భూ భారతి లక్ష్యం

జగదేవపూర్: జూన్ 03(ప్రజాజ్యోతి) పరిష్కారమే భూభారతి లక్ష్యమని తహశీల్దారు నిర్మల పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అలిరాజ్ పేట కొండాపూర్ గ్రామాల్లో



భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులను ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. భూ సమస్యలు ఉంటే రైతులు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు రఘువీరారెడ్డి, ఆర్ఐ వహీద్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు జనార్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జహంగీర్, సత్తిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పోతారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు రైతులకు అవగాహన...

-గ్రామంలో పలు దరఖాస్తులు స్వీకరణ

మనోహరాబాద్, జూన్ 03 ( ప్రజా జ్యోతి ) మండలంలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం ప్రవేశపెట్టిన భూభారతిపై రెవెన్యూ అధికారులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం, పోతారం గ్రామంలో తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి,ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సు పోతారం గ్రామస్తులు భూ సమస్యలపై పాలు దరఖాస్తులు ఇవ్వగా మిగతావి ఎలాంటి పెండింగ్ ఉన్న త్వరలోనే పూర్తి చేస్తామని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, అన్నారు. భూ సమస్యలు ఉన్నవారు రైతులు నేరుగా తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో జయచంద్ర రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కౌశిక రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనం

-శాస్త్రవేత్త డా.లక్ష్మీ

-వ్యవసాయ అధికారి ఝూన్సీ

వెల్దుర్తి జూన్ 3 (ప్రజా జ్యోతి)

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమాన్ని రైతువేదికలో విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డా. లక్ష్మీ ప్రసన్న, ఏవో ఝూన్సీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తయారు చేసిన నాణ్యమైన వరి మరియు పెసర విత్తనాలను



రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా విత్తనాన్ని తీసుకున్న రైతులు వారి పొలంలో విత్తనాన్ని స్వయంగా ఉత్పతి చేసి ఇతర రైతులకు మరియు భావితరాలకు అందించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మజీద్ అలీ, వందన, ఉత్తమ్ కుమార్, సాయి కిరణ్, రేవతి మరియు రైతులు మరియు మహిళా రైతులు పాల్గొని కిట్లు తీసుకును వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తోని రెండు గ్రామాలకు విద్యుత్ అంతరాయం...

- స్థానిక సబ్ స్టేషన్కు ఫోన్ నెంబర్ లేదు దీనికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా కాదా?
- ప్రభుత్వాన్ని బదలం చేస్తున్న విద్యుత్ అధికారులు కరెంటు కోతలతో రైతులు విలవిల

మనోహరాబాద్, జూన్ 03 ( ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని గతంలో నుంచి ములుగు ఫీడర్ నుంచి సప్లై ఇస్తున్న విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వం గెలవగానే రోజు రోజుకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్న సంబంధిత విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, గ్రామాలకు మనోహరాబాద్ సబి స్టేషన్ నుంచి ములుగు ఫీడర్ పేరుతో విద్యుత్ సరఫరా అవుతుంది. కానీ వారం రోజుల నుంచి చినుకు పడితే చాలు రాత్రి నుంచి తెల్లారే వరకు కరెంట్ కట్ అవుతున్నా మాకేం పట్టనట్లుగా విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారు. వారం రోజుల నుంచి విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్న అధికారం నిర్లక్ష్యమే ఎక్కువగా కనిపిస్తుందని ఇప్పటివరకు బాగు చేయకుండా రైతుల పాలిట శాపంగా మారి ప్రభుత్వంపై ఒడగా కరెంటు వస్తూ పోతుండగా రైతుల



వ్యతిరేకత తీస్తున్నారని ప్రజలు విద్యుత్ అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో ప్రజలు ఇచ్చే జీతాలతో పని చేస్తున్న అధికారులు విద్యుత్ అంతరాయం రాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని పలువురు వాపోతున్నారు. ఇదిలా ఉ పొలాల వద్ద బోరు మోటార్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు నిద్రమత్తు వీడి విద్యుత్ సరఫరా అంతరాయం రాకుండా బాధ్యతలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులు

-ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా రెవెన్యూ శాఖ

-ఆర్డీవో జయచంద్ర రెడ్డి

-తహసిల్దార్ బాల లక్ష్మి

వెల్దుర్తి జూన్ 03 (ప్రజా జ్యోతి )

నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా నేటినుండి మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఆర్టీవో జై చంద్ర రెడ్డి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం రైతులకు మరింత లబ్ధి చేకూర్చే విధంగా అమలులోకి వచ్చిందని,ధరణి వ్యవస్థలో తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు, రైతులకు దగ్గరగానే సేవలు అందించేందుకు తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ భూ భారతి చట్టాన్ని రూపొందించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెవెన్యూ అధికారులతో కలసి వెల్దుర్తి మండలంలోని పెద్దాపురం మరియు ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులు ఏ చిన్న భూ సమస్యనైనా రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో



పెద్దాపురం గ్రామంలో 16 దరఖాస్తులు ధర్మారం గ్రామంలో 26 దరఖాస్తులు స్వీకరించామని తహసిల్దార్ బాల లక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సందీప్ రెడ్డి, హాఫీజ్, రత్నకుమారి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాలకు నాణ్యమైన విత్తనాలు

మాసాయిపేట్ జూన్ 3 (ప్రజా జ్యోతి)

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం" కార్యక్రమం మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారి స్వామి తెలిపారు.ఈ కర్యక్రమంలో రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తయారు చేసిన నాణ్యమైన వరి మరియు పెసర విత్తనాలను ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా విత్తనాన్ని తీసుకున్న రైతులు వారి పొలంలో విత్తనాన్ని స్వయంగా ఉత్పత్తి చేసి ఇతర రైతులకు మరియు భావితరాలకు అందించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డా. స్వామి, వ్యవసాయ అధికారి రాజశేఖర్, ఏఈఓ రజిత , ఏటీఎం కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు



## 53వ జన్మదినం..53కిలోల కేక్

- పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు అందజేత
- హజరైన బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి


మర్కూక్ జూన్ 03(ప్రజాజ్యోతి ) మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు 53వ జన్మదినం సందర్భంగా మంగళవారం మర్కూక్ మండల బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో మర్కూక్ లో 53 కిలోల కేక్ ను కట్ చేసి



సంబరాలు నిర్వహించారు. అంతకుముందు రంగనాయకస్వామి ఆలయంలో హరీష్ రావు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన వేయించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గతేడాది పదిలో ప్రతిభచాటిన 24 మంది విద్యార్థులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు ఆయురారోగ్యాలతో పది కాలల పాటు పదిలంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, మాజీ ఎంపిపి పాండుగౌడ్, వైస్ ఎంపిపి బాల్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు మేకల కనకయ్య, కృష్ణయాదవ్, నరేష్, రాజిరెడ్డి, ప్రవీణ్, భాస్కర్, ప్రసాద్, బాల్ రాజు, అశోక్, బాల్ నర్సయ్య, బాబు, రాములుగౌడ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ చేయూత..

గజ్వేల్ ప్రజాజ్యోతి జూన్ 03 మనసున్న ప్రజా నాయకుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా



ఏడాది కిందట అమ్మను నిన్న తండ్రిని కోల్పోయిన అనాథ చిన్నారులకు రాష్ట్ర ఈరోజు ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలోని పల్లె పహాడ్ గ్రామానికి చెందిన గూడూరి రమేష్, పద్మ లు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమారులు పవన్, వరుణ్ లు అనాథలు అయ్యారు. వారి కుటుంబానికి ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ వారికి సహాయముగా 53 వేల రూపాయలతో పాటు నిత్యవసర సరుకులను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డిల చేతుల మీదుగా చిన్నారులకు అందజేశారు.

## హరీష్ రావు జన్మదిన వేడుకలు

ప్రజాజ్యోతి వర్గల్ సిద్దిపేట జిల్లా ముద్దుబిడ్డ అందరికీ అందుబాటులో ఉన్న ఆత్మీయుడైన అన్నగారి జన్మదిన సందర్భంగా వర్గల్ మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు జన్మదిన పురస్కరించుకొని



టిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు దేవాదానికి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది టిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు దేవగనిక నాగరాజు . మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలన 10 సంవత్సరాలు కాలంలో అన్న అంటూ తలుపు తట్టిన అందరికీ ఆత్మీయుడిగా అందరి మనల్ని పొందిన డైనమిక్ లీడర్ హరీష్ అన్న జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని మళ్ళీ టిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని హరీష్ అన్నను మళ్ళీ గెలిపించుకుందామని విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ టేకులపల్లి రవీందర్ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ కృష్ణ సీనియర్ నాయకులు మొహమ్మద్, హుస్సేన్ సయ్యద్ ఫయాస్, జి దిలీప్ గౌడ్,జె కృష్ణ, సిహెచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## హరీషన్న జన్మదినం కానుక

జగదేవపూర్: జూన్ 03(ప్రజాజ్యోతి) మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదినం సందర్భంగా జగదేవపూర్ బిఆర్ఎస్ మండల మహిళ విభాగం, మాజీ ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి జగదేవపూర్ గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడి కూతురు పెళ్లికి సంబంధించిన వంట సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరీషన్న జన్మదినం సందర్భంగా సేవ చేయాలన్నా సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. గ్రామంలో పేద కుటుంబాలను అందుకోవడానికి తమవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. హరీషన్న ప్రజల దీవేనలతో ఆయురారోగ్యలతో ఉండాలని ఆకాంక్షించారు.



## కేంద్ర ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీకి హర్షం

**- బిజేవైయం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక**



**పరిగి, జూన్ 03 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం ఇవ్వాలని నిర్ణయించిందని బిజేవైయం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక అన్నారు. వచ్చే వర్షాకాలంలో వర్షాలు, వరదలకు బియ్యం రవాణా సరఫరా లో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉండడంతో జూన్, జూలై ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను జూన్ మాసంలోనే పేదలకు జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల అనిల్ కుమార్ రజక ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారతదేశంలోని చిట్టచివరి గ్రామాన్ని సైతం అభివృద్ధి చేసేది పేద ప్రజల ఆకలి తీర్చేది మోడీ కేంద్ర ప్రభుత్వమే, పేద ప్రజలకు ఇబ్బంది కలగకూడదని రాబోవు వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఉచితంగా పంపిణీ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అలాగే కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ ఇట్టి అవకాశాన్ని రేషన్ కార్డులు కలిగిన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అల్లాపూర్ కాశీంపూర్ గ్రామంలో భూభారతి చట్టం అవగాహన సదస్సు

**- కార్యక్రమంలో పాల్గొన్న తశీల్దార్ షాహిదా బేగం**
**-ఉపతశీల్దార్ రుక్సానా బేగం**





**బషీరాబాద్ జూన్ 03 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంలో అల్లాపూర్, కాశీంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమం సదస్సులో అల్లాపూర్ గ్రామంలో తశీల్దార్ సాహిద బేగం, కాశీంపూర్ గ్రామంలో రుక్సన్న బేగం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ రెండు గ్రామాలలో 22 అప్లికేషన్స్ రావడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం ద్వారా విరసత్, భూమి రికార్డులు ఎక్కువగా తక్కువగా ఉన్న , భూమి రికార్డ్స్ కు సంబంధించిన ఏవైనా సమ స్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుదారులు పాత డాక్యుమెంట్స్ అన్ని జిరాక్స్ సెట్ ఇస్తే వాటిని మొత్తం సరిచూసి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం ఆర్ఐ సుధా, ఆర్ఐ శివ చరణ్,రెవెన్యూ సిబ్బంది, బిచ్చప్ప అంజయ్య,నవీన్, గోవింద్, మున్యప్ప, కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్ , గ్రామ కార్యదర్శి ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాశీంపూర్ ఐకెపి వద్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ జూన్ 03ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో ఐకెపి ద్వారా చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రోజు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కాశీంపూర్ ఐకెపి ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 25వేల బస్తాలు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు కొనుగోలు చేసిన రైతులకు వెంట వెంటనే ప్రభుత్వం డబ్బులు వాళ్ళ ఖాతాలలో జమ చేస్తుందని పేర్కొన్నారు. కాశీంపూర్ కొనుగోలు కేంద్రాన్ని మహిళా సంఘాలు విజయవంతంగా నడపడం జరిగిందని అన్నారు .ఇంకా నాలుగు నుంచి ఐదువేల బస్తాలు కేంద్రానికి రావడానికి సిద్ధంగా ఉన్నాయని వాటిని కూడా సకాలంలో తూకం చేసి రైస్ మిల్లులకు పంపియాలని కమిటీ సభ్యులకు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ సూచించడం జరిగింది. రైతులకు తూకాలలో ఎటువంటి మోసం జరగకూడదని ఐకెపి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సిసి రాములు, నరసమ్మ ,గ్రామ సంఘం అధ్యక్షులు మంగమ్మ, కమిటీ సభ్యులు రైతులు పాల్గొనడం జరిగింది.

## టీబీ ముక్త్ భారత్ మన లక్ష్యం



**యాలల్ జూన్ 3 ప్రజా జ్యోతి :** టీబీ రహిత భారతదేశాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రూబియా నాజ్ అన్నారు. మంగళవారం యాలాల్ మండల పరిధిలోని అగ్గనూరు ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరంలో జిల్లా టీవీ నియంత్రణ ప్రోగ్రాం అధికారి రవీంద్ర యాదవ్ తో కలిసి పాల్గొని మాట్లాడుతూ... రెండు వారాలకు మించి దగ్గు ఉండటం సాయంత్రం వేళలో జ్వరం రావడం బరువు తగ్గడం ఆకలి కాకపోవడం చాతిలో నొప్పి మొదలైన లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే టీబీ పరీక్షను చేయించుకోవాలన్నారు. ఆరు నెలల పాటు ప్రభుత్వం అందించే ఉచిత మందుల కిట్లను ఉపయోగించడంతోపాటు పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే త్వరగా టిబి తగ్గే ఆస్కారం ఉందన్నారు. పౌష్టికాహారం నిమిత్తం ఆరు నెలల పాటు ప్రతినెల 1000 రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. 310 మందిని పరీక్షించి 115 మందికి టీబీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.

## ఫలించిన కృషి

**- బషీరాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు**
**- వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప**



**బషీరాబాద్ జూన్ 03 ప్రజాజ్యోతి :** 2025-2026 గాను బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తొందర్లోనే అడ్మిషన్లు ప్రారంభం అవుతాయి వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప అన్నారు. ఒక ప్రకటనలోవారు మాట్లాడుతూ బషీరాబాద్ జూనియర్ కళాశాల రావడానికి ముఖ్యంగా మన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనో రెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు. ఇట్టి విషయం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కాలేజీకి అధ్యాపకులను ఇతర స్టాఫ్ ను మంజూరు చేయడంలో కృషి ఎంతో ఉందని గత సంవత్సరం అనువార్య కారణాలవల్ల కాలేజీ ప్రారంభించలేకపోయాం, ఈ సంవత్సరము జూనియర్ కాలేజ్ ప్రారంభం అవుతుంది అడ్మిషన్లు జరుగుతాయి బషీరాబాద్ మండలంలో నిరుపేద కుటుంబాలు పదవ తరగతి వరకు చదువుకుని మధ్యలో చదువు ఆపేయకుండా మన బషీరాబాద్ లో జూనియర్ కాలేజీలోని అడ్మిషన్ కావాలని కోరుచున్నానని అన్నారు. బషీరాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ రావడానికి కృషిచేసిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిఇఓ శంకర్, మాజీ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, బాలకృష్ణ జూనియర్ కళాశాలకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అనిబషీరాబాద్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప అన్నారు.

## ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూభారతి చట్టం: రాగం నాగేందర్ యాదవ్




**శేరిలింగంపల్లి, జూన్ 03 (ప్రజాజ్యోతి):** దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. భూ భారతి చట్టంపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ లోగల జిహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయంలో శేరిలింగంపల్లి మండల్ తహసీల్దార్ %ఇ% డిప్యూటీ కలెక్టర్ వెంకా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ గ్రామనా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారని ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో వారికి ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు తెలిపినట్లైతే సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం రూపొందించారని, ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని,దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాలకతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్ర రెడ్డి, రెవెన్యూ డిపార్ట్మెంట్ స్టాఫ్, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, దేవులపల్లి శ్రీకాంత్, నర్సింహా, శ్రీనివాస్ నాయక్,మహేందర్ సింగ్,సాయి తదితర డివిజన్ల నాయకులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా జెఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో రెసోనెన్స్ జూనియర్ కాలేజీల అద్భుత విజయం




**శేరిలింగంపల్లి,జూన్ 03 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్కు చెందిన రెసోనెన్స్ విద్యార్థి పల్లా శివ సంకేత్ రెడ్డి, ఐఐటి ఫౌండేషన్ లేకుండానే ఆల్ ఇండియా ర్యాంక్ 102 సాధించి చారిత్రాత్మక ఘనత సృష్టించార రెసోనెన్స్ హైదరాబాద్కు చెందిన విద్యార్థి, పల్లా శివ సంకేత్ రెడ్డి జేఈఈ అడ్వాన్స్ 2025 పరీక్షలో ఎటువంటి ఐఐటి ఫౌండేషన్ లేకుండా ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరీలో 102వ ర్యాంక్ సాధించడం ఒక చారిత్రాత్మక ఘనత.తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే తొలిసారి,ఈ స్థాయిలో ర్యాంక్ సాధించడం రెసోనెన్స్ హైదరాబాద్కు ఒక కొత్త మైలురాయిగా భావిస్తున్నాము.మొత్తం ఫలితాలు హైదరాబాద్లోని వివిధ రెసోనెన్స్ క్యాంపస్ల నుండి 170కుపైగా విద్యార్థులు, దేశంలోని ప్రముఖ ఐఐటి లలో ప్రవేశం పొందనున్నారు.ఈ సంవత్సరం హైదరాబాద్లోని ప్రతి రెసోనెన్స్ క్యాంపస్ నుండి విద్యార్థులు ఐఐటి ల్లోకి ప్రవేశం పొందనున్నారు. ఒక సాధారణ విద్యార్థి అసాధారణమైన ర్యాంక్ సాధించడాన్ని చూడటం, మన విద్యార్థులకి నిజంగా ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది, అని రెసోనెన్స్ జూనియర్ కళాశాలల డైరెక్టర్ పూర్ణచంద్ర రావు నార్రా అన్నారు. సరైన మార్గదర్శనం, దృఢ సంకల్పం,నిరంతర శ్రమ ఉంటే అసాధ్యం అనే మాటే ఉండదని,టాప్ ర్యాంకులు షార్ట్కట్స్తో కాదు నమ్మకం, స్థిరత, మరియు శ్రద్ధతోనే సాధించవచ్చు అని శివ సంకేత నిరూపించాడు. సోమవారం రేసోనన్స్ హైదరాబాద్ ఒక ట్రెండ్సెటర్గా నిలిచిందని, ఈ విజయం మన విద్యార్థుల కృషికి, అధ్యాపకుల నిబద్ధతకు మరియు తల్లిదండ్రుల అపారమైన మద్దతుకు నిలువెత్తు ఉదాహరణ.అని ఆయన పేర్కొన్నారు.రెసోనెన్స్ జాతీయ స్థాయి విద్యాసంస్థగా 2001లో రాజస్థాన్ రాష్ట్రంలోని కోటాలో ఐఐటి మద్రాస్ పూర్వ విద్యార్థి ఐనా రేసోనన్స్ ఆర్.కే. వర్మ ఆధ్వర్యంలో స్థాపించబడింది. గత రెండు దశాబ్దాలలో పోటీ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఎదిగి దేశవ్యాప్తంగా 87 నగరాల్లో 150కిపైగా కాలేజీలను ఏర్పాటు చేసింది. పూర్ణచందర్రావు నార్రా నాయకత్వంలో ప్రారంభమైన రేసోనన్స్ హైదరాబాద్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులకు ఉన్నత శిక్షణతో పాటు 80%కి పైగా విజయాలను సాధిస్తూ విద్యా రంగానికి ప్రాతినిధ్యంగా మారింది అని అన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రైతు సదస్సులు-శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్

**శంషాబాద్ మండలంలో 3వ తేది నుండి 19వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులో**



**రాజేంద్రనగర్, జూన్ 03 (ప్రజాజ్యోతి) :** భూ సమస్యల పరిష్కారానికే రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుందని శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి ఈనెల మూడవ తేదీ నుండి 19వ తేదీ వరకు చేపట్టిన రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్,జూకల్ గ్రామాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్, డిప్యూటీ తాసిల్దార్ సుబ్రహ్మణ్యం. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు ప్రతి గ్రామంలో నిర్వహించాలని ఉద్దేశంతో భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను చేపట్టిందన్నారు. రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశం రైతులు గత ఎన్నో రోజులుగా భూ సమస్యలతో ఇబ్బందులు పడుతూ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని దాని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నేరుగా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి వారికి ఉన్న సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని చెప్పడంతో సదస్సులో నిర్వహించడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల లో రైతులు ఇబ్బంది పడుతున్న మోటేషన్, విరాసత్, భూ విస్తీర్ణం సమస్య, కులము, పేరు సవరణ సమస్యలు పరిష్కరించడానికి గ్రామాలల్లోకి మొట్టమొ రికార్డులను తీసుకొని రావడం జరిగింది అన్నారు. రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులను నెల రోజులలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరు రైతులను సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కృష్ణ, సారిక, జూనియర్ అసిస్టెంట్ ఓంప్రసాద్, దేవేందర్, సలీం, రికార్డు అసిస్టెంట్లు శివ, నరసింహా, ఆపరేటర్ సుదీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి

**- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. జఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## జైహింద్ సభను విజయవంతం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేతలు, మంత్రులు, మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజా జ్యోతి) :** గత 29. 05. 2025 రోజున ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మినాక్షి నటరాజన్, తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ %ఇ% రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ టీజీ డి.శ్రీధర్ బాబు, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి మరియు ఎంపీ%ఇ% ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు జై హింద్ సభ కార్యక్రమనికి ముఖ్య అథిలుగా విచ్చేసి విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మరియు మేడ్చల్ జిల్లా నియోజకవర్గ ఇంచార్జులు, కార్యకర్తలు, నాయకులకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి 8 డివిజన్ల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి శాల్వాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డాక్టర్ అవిజే జేమ్స్, డివిజన్ అధ్యక్షులు ఎండి లయాక్, గణేష్, బి .శివకుమార్, పండరీ రావు, సంతోష్ ముదిరాజ్, సోమన్న శ్రీధర్ రెడ్డి, ఎండి.జాకీర్, బేకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి బోనం సంబరాల్లో పాల్గొన్న అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ నాయకులు

**కుత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజా జ్యోతి) :** అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షులు గిరిబాబు అన్న పిలుపు మేరకు సూరారం లో ఉన్న శ్రీ శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి బోనం సంబరాలకి అటెండ్ అయిన అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం పెద్దలు జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్న, జాతీయ జనరల్ సెక్రెటరీ గుంజ శ్రీనివాస్ అన్నగారు, జాతీయ మహిళా అధ్యక్షురాలు తిరుమల దేవి ,జాతీయ యూత్ అధ్యక్షులు రమేష్ అన్న, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా, అధ్యక్షులు గండయ్య, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ వెంకటేష్, గుంజ వెంకాయమ్మ అందరూ కలిసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిం




## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసిన "అంజయ్య నగర్ సీ బ్లాక్" నూతన కార్యవర్గం సభ్యులు

**కుత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజా జ్యోతి) :** 126 -జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ సి బ్లాక్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... అంజయ్య నగర్ సి బ్లాక్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా నా శుభాకాంక్షలు. కాలనీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో సంక్షేమ సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మధ్య వారధిగా ఉండాలన్నారు. మీరు గెలిపించిన మీ నాయకుడిగా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె.బాబు, నాగరాజు, వెంకటయ్య, లాలయ్య, రాజ శేఖర్, రమేష్, సోమేష్, అంజయ్య నగర్ సీ బ్లాక్ నూతన అధ్యక్షులు ఏ.గురవయ్య, ఉపాధ్యక్షులు ఎం.పాండు, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, కోశాధికారి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అరులందరికీ ఇందిరమ్మ ఇల్లు

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - జిన్నారంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభం**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడల్ హౌస్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొంతింటిని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం అవుతుందని అన్నారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 మంజూరు కావడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. నూతన టెక్నాలజీతో అత్యంత తక్కువ ఖర్చుతో.. అన్ని సదుపాయాలతో ఇంటిని నిర్మించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీడీవో అరుణ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదామరిచారా అంతే

## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్ వృధాగా పోతున్న నీరు

జగిత్యాల టౌన్,జూన్ 3, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని 8వ వార్డు బృందావన్ కాలనీలో మిషిన్ భగీరథ పైపు పగిలి ఒక గుంత ఏర్పడి రెండు నెలలు కావస్తున్న కానీ పట్టించుకునే నాధుడే



కరువయ్యాడు. మొన్నటికి మొన్న బైపాస్ రోడ్ లో వర్షం పడి ఒక వ్యక్తి బైక్ తోపాటు చిన్న కెనాల్ పడిపోవడం జరిగింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ చిన్న కెనాల్ మీద స్లాబులు నిర్మించకపోవడం వల్ల వర్షపు నీరు అధికంగా వచ్చి చేరి అక్కడ ఉన్న కెనాల్ కనపడకపోవడం వల్ల దానిలో ఆ వ్యక్తి ప్రమాదవశాత్తుపడి చిన్న గాయాలతో బయటపడ్డాడు. ఇలాంటివి జగిత్యాలలో చాలా ఉన్నవి. అదే కాకుండా బృందావన కాలనీలో గత రెండు నెలల నుండి ఏర్పడిన మిషన్ భగీరథ గుంతను పూర్చకుండా ఉండి ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇలాంటివి ఉండడం మూలంగా ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు అని వార్డు ప్రజలు వాపోతున్నారు.మిషన్ భగీరథ తాగునీరు రోడ్డుపై వరదలా ప్రవహిస్తున్నా ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి గుంత పడిన మిషన్ భగీరథ మెయిన్ లైన్ పైపుకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు వేడుకుంటున్నారు.

# ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్,జూన్ 3, (ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మాజీ మంత్రి రాజేశం గౌడ్.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామస్తులు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బస్ స్టాండ్ జాడ కనబడుట లేదు

## బస్ స్టాండ్ కనబడకుండా ఫ్లెక్సీలను కట్టుతున్న కానీ పట్టించుకోని అధికారులు

జగిత్యాల రూరల్, జూన్03,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలోని చలిగల్ గ్రామంలో ప్రయాణికులు కూర్చుండటానికి వీలుగా



ప్రాయణ ప్రాంగణాన్ని నిర్మిస్తే దాని ముందు కొన్ని సంస్థలు ఫ్లెక్సీ లు కట్టి బస్ స్టాండ్ కనబడకుండా చేస్తున్నారు అలాగే దీని గురించి పట్టించుకునే అధికారులే కరువయ్యారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బస్టాండ్ ప్రాంగణాన్ని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రయాణికుల ఇక్కట్లను తీర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# జగిత్యాల పట్టణంలో 100 రోజుల ప్రణాళిక అవగాహన ర్యాలీ

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల్ టౌన్, జూన్ 3, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ 2వ వార్డు,18 వార్డు, 17 వ వార్డులకు సంబంధించి టియుఎఫ్ఐడిసి ఫేస్ 1 లో భాగంగా 20 లక్షల నిధులతో బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.రైసింగ్ తెలంగాణ 2047 కార్యక్రమం లో భాగంగా 100 రోజుల పట్టణ ప్రణాళిక అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ కౌన్సిలర్ లు బద్దం లతా జగన్,చుక్క నవీన్, ఏఈ అనిల్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్,గిరి నాగభూషణం,పురుషోత్తం రావు,బాలే శంకర్ ,క్యాదసు నాగయ్యా శరత్ రావు ఏఈ అనిల్ ఏవో శ్రీనివాస్ పిఎంసి రజిత మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బడిబాటను విజయవంతం చేయండి

## ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి

జగిత్యాల టౌన్,జూన్ 3,(ప్రజాజ్యోతి)
ఈనెల 6 నుండి 19 వరకు జరగబోయే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఆర్టియు టిఎస్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు మంగళవారం రోజున స్థానిక పొన్నాల గార్డెన్ జగిత్యాలలో పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్సి ప్రతిభ అవార్డుల ప్రధాన ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని వారన్నారు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించాలని వారు అన్నారు త్వరలోనే మండల విద్యాధికారి పోస్టులు భర్తీ అవుతాయని. ప్రతి జిల్లా కేంద్రంలో డైట్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర



ప్రభుత్వం సిద్ధంగా ఉందని దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సిపిఎస్ రద్దు అవుతుందని ఉ పాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉ న్నదని కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ఇప్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా 20 మంది మండల టాపర్ విద్యార్థులను సన్మానించారు 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల153 మంది ప్రధానోపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి జిల్లా విద్యాధికారి రాము వి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన మహేందర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు మండల జిల్లా బాధ్యులు ఉ పాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా మారిన ప్రధాన రహదారి

- అదుపుతప్పితే అంతే
- వర్షాకాలంలో ప్రయాణం సాగేది ఎట్లా?
- ప్రమాదం జరిగితే తప్ప చర్యలు తీసుకోరా?

మల్యాల, జగిత్యాల, మే 3 ప్రజా జ్యోతి
: భారీ వాహనాలు ట్రక్కులతో నిత్యం రద్దీగా ఉండే జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మల్యాల మండలం నూకపల్లి మట్టి నూతి సమీపంలో ఉన్న వరద కాలువ బ్రిడ్జ్ వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదకర స్థాయిలో ఉ న్నాయి. గతంలో పలుమార్లు స్వచ్ఛంద సేవకులు, గ్రామపంచాయతీ సిబ్బంది గుంతను నింపిన చిన్నపాటి వర్షానికి గుంత మళ్ళీ ఏర్పడి ప్రమాదకరంగా మారింది. అలాగే ధరూర్ కెనాల్ వద్ద ఏర్పడిన గుంతలు బైపాస్ కు వెళ్లే వాహనాలను నెమ్మది చేస్తుండడంతో ప్రధాన రహదారిపై రాకపోవకులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పలుమార్లు ఈ గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులకు గాయాలైన వాహనదారులు గజగజలాడుతున్నారు. లైట్ ఫోకస్ కు ముందు ఉన్న గుంతలు ఏర్పడకపోవడంతో వారు ప్రమాద



ఘటనలు లేకపోలేదు. మొన్న కురిసిన తేలికపాటి వర్షాలకే గుంతలు తారస్థాయిలో వెడల్పు కావడంతో రానున్న వర్షాలకు పరిస్థితి ఏమిటని? వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. అదుపు తప్పితే తమ పరిస్థితి అంతేనా? అని అంటున్నారు.భారీ వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి పై రాత్రులు ప్రయాణం చేయాలంటనే ద్విచక్ర బారిన పడుతున్నట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగితే తప్ప చర్యలు తీసుకోరా? అంటూ వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వర్షాకాలం మొదలుకాకముందే గుంతలను నింపి వాహనదారుల ఇక్కట్లను తీర్చాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు

- డిగ్రీ అడ్మిషన్ ఆన్ లైన్ సమస్యలకు పరిష్కారం
- ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్

జమ్మికుంట, జూన్03( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు అయ్యిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ల కోసం దోస్త్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేటప్పుడు సాంకేతికమైన సమస్యలు, దరఖాస్తు పరమైన సమస్యలు, వెబ్ ఆప్షన్ల వంటి సమస్యలు తలెత్తినప్పుడు దోస్త్ హెల్ప్ లైన్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం కోసం కళాశాల విద్యశాఖ కమీషనరేట్ అధికారులకు విజ్ఞప్తి చేయగా, అధికారులు వెంటనే స్పందించి జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు చేసారని, హెల్ప్ లైన్ సెంటర్ ను మంజూరు చేసిన కళాశాల విద్యాశాఖ కమీషనర్ దేవసేన కి, కళాశాల విద్య శాఖ జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ రాజేంద్రసింగ్, డాక్టర్ బాల




భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లాలోనే ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల తర్వాత జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే దోస్త్ హెల్ప్ లైన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో ఏ సమస్య వచ్చినా విద్యార్థులు కరీంనగర్ లేదా హనుమకొండ వెళ్ళేవారని,ఇప్పుడు విద్యార్థులకు ఆ సమస్య లేదన్నారు. డిగ్రీ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు దోస్త్ ఆన్లైన్ లో దరఖాస్తు స్వీకరణ, వెబ్ ఆప్షన్ల నమోదులో ఎలాంటి సమస్యలు తలెత్తిన కళాశాలలోని దోస్త్ కో-ఆర్డినేటర్ ఎల్. రవిందర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకాంత్ లను 9491114511, 9949494549, 9849689956 లకు సంప్రదించగలరని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# అర్ధరాత్రి పోలీస్ కమీషనర్ ఆకస్మిక తనిఖీలు

## పశువుల అక్రమ రవాణా నివారణ చెక్ పోస్టులు
## కరీంనగర్ 1,2,3 పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

కరీంనగర్ క్రైం,జూన్ 03,ప్రజాజ్యోతి:
కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సోమవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పశువుల అక్రమ రవాణా నివారణకు కమాన్పూర్,వడ్డేపల్లి,మొగ్దుమ్ పూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేశారు.చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పోలీస్ కమీషనర్ ఆరాతీశారు.వారు చేస్తున్న తనిఖీల తీరును పరిశీలించి, తనిఖీలకు సంబంధించిన వాహన వివరాల నమోదు,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్ పోస్టు విధుల్లో ఉన్న సిబ్బందికి వాహన తనిఖీల గురించి బ్రీఫింగ్ ఇచ్చారు.రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత రక్షణ పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.బారికేడింగ్‌ను సరైన క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలిపారు.అలాగే,రేడియం రిఫ్లెక్టింగ్ జాకెట్లు ధరించాలని,టార్చ్ లైట్, ఎల్.ఈ.డి.బ్యాటన్ వంటి పరికరాలను రాత్రి సమయాలలో




తప్పనిసరిగా వాడాలని ఆదేశించారు.ప్రతి భారీ అతి భారీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. కరీంనగర్ 1,2,3 పోలీస్ స్టేషన్ల తనిఖీలు
చెక్ పోస్టుల తనిఖీల అనంతరం,పట్టణంలోని కరీంనగర్ ఒకటవ, రెండవ,మూడవ పోలీస్ స్టేషన్లను సైతం కమీషనర్ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లలో హాజరులో ఉన్న సిబ్బందిని ఆరాతీశారు.డయల్ 100 ద్వారా అందిన ఫిర్యాదులు,వాటి నమోదు తీరు,సిబ్బంది స్పందించిన తీరుపట్ల ఆరా తీశారు. వివిధ నేరాల్లో పట్టుబడి,పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఉన్న వాహనాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు.రాత్రి సమయాల్లో పోలీస్ స్టేషన్లలో విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉ ండాలని ఆదేశించారు.

# కొండగట్టులో భక్తుల రద్దీ

## సెలవులు ముగుస్తుండడంతో అధిక సంఖ్యలో భక్తుల రాక

మల్యాల , మే 3, ప్రజా జ్యోతి:
కొండగట్టు ఆంజనేయ స్వామి క్షేత్రంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. పాఠశాలలకు సెలవులు ముగుస్తుండడంతో పిల్లలతో కుటుంబ సమేతంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని కొండగట్టు అంజన్నకు మొక్కులు చెల్లించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. బొజ్జ పోతన్న వరకు ట్రాఫిక్ జామ్ నెలకొంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా బుజ్జ పోతన్న వద్దే





వాహనాలను నిలువరిస్తూ మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. వేములవాడలో భక్తుల రద్దీ ఎక్కువ ఉండడంతో ఆ రద్దీ కొండగట్టులో మంగళవారం సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉండడంతో దానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు.

# అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్రకు ప్రత్యేక బస్సు సౌకర్యం

జమ్మికుంట, జూన్03 ( ప్రజాజ్యోతి )
అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్రకు హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 9న మధ్యాహ్నం 2 గంటలకు హుజురాబాద్ బస్ స్టేషన్ నుంచి బస్ బయలుదేర నుందని హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. హుజురాబాద్ బస్ స్టేషన్ నుంచి బస్ బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం, మరుసటి రోజు 10వ తేదీన రాత్రి వరకు అరుణాచలం చేరుకుని, 11వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షి అనంతరము తిరిగి సాయంత్రం 4 గంటలకు ఆరుణాచలంలో బయలుదేరి 12వ తేదిన హుజురాబాద్ కి బస్ చేరుకుంటుందని డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.4,500, పిల్లలకు రూ.3,800 గా నిర్ణయించబడినదని, అడ్వాన్స్ బుకింగ్ కొరకు 9959225924, 9704833971,9247159535, 9441404841 ఈ ఫోన్ నంబర్లు కి సంప్రదించి,ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

# సిరిసేడు గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

ఇల్లందకుంట,జూన్03( ప్రజాజ్యోతి ):
ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై జిల్లా పంచాయతీ అధికారికి కి సిరిసేడు కి చెందిన జవ్వాజి అనిల్ గత జూన్ 21 న పిర్యాదు చేశారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఇల్లందకుంట ఎంపీ ఓ రాజేశ్వర్ రావు మంగళవారం సిరిసేడు గ్రామపంచాయతీలో విచారణ చేపట్టారు. ఈ విచారణకు గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి అంకూస్, గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ని విచారణ చేపట్టారు. గతంలో వారు విత్ డ్రా చేసిన చెక్కుల వివరాలని ఏ పనులకు ఉపయోగించారో, కుటుంబ సభ్యుల పేర్లతో చెక్కులను రాసి డ్రా చేయడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ ఈవో అభియోగం వచ్చిన అంశాలు ఉన్న పంచాయతీ రికార్డ్స్ సీజ్ చేసి, వాటిని పూర్తిగా పరిశీలించి సమగ్ర నివేదికను జిల్లా పంచాయతీ అధికారి కి పంపిస్తామని అన్నారు.. ఉన్నతాధికారులు పూర్తి నివేదిక పరిశీలన అనంతరం ఏం నిర్ణయం తీసుకుంటారో తెలియజేస్తానని తెలిపారు..



# రామగిరి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన సదస్సు..

ముత్తారం జూన్ ,03 (ప్రజా జ్యోతి)
మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని కృషి విజ్ఞాన కేంద్రం తరపున దత్తత తీసుకున్న విషయం తెలిసిందే మంగళవారం రోజు అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరిగిన రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న రామగిరికృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్. ఏ శ్రీనివాస్ హెడ్ కెవికె. డాక్టర్ అర్చన ఎస్ఎంఎస్ అనిమల్ హస్బండ్రీ. డాక్టర్. నీరజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఐ సి ఏ ఆర్ హైదరాబాద్ వారు పాల్గొని రైతులకు అవగాహన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ. ఐటి శాఖ మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం అడివి శ్రీరాంపూర్ గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సాధారణంగా ఎప్పుడు వేసే వరి పంట కాకుండా ఇతర కూరగాయలు మరియు చిరుధాన్యాలు పప్పు దినుసుల పంటలు సాగు చేస్తూ రైతులు మంచి లాభాలు ఆర్జించి ఆర్థికంగా ఎదగాలని మరియు పెరటి కోళ్ల పెంపకం. పౌల్ట్రీ ఫార్మ్ల ద్వారా గొర్రెలు, ఆవులు, బర్రెలు. పెంచి వాటి ద్వారా ఆర్థికంగా రైతు లాభం పొందవచ్చని ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది. అలాగే ఈ గ్రామాన్ని మూడు సంవత్సరాలు దత్తత తీసుకోవడం జరుగుతుందని శాస్త్రవేత్తలు శ్రీనివాస్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలేఖ గారు, సెక్రటరీ మల్లేశ్వరి, విద్యా కమిటీ చైర్మన్ చిగురు స్రవంతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, సింగల్ విండో డైరెక్టర్ పోతు పెద్ది రమణారెడ్డి.రైతులు మహిళా రైతులు పాల్గొనడం జరిగింది..



## భూ సమస్యల పరిష్కారం కొరకు భూ భారతి సదస్సులు.

### తాసిల్దార్ ఎస్.సంపత్ కుమార్.

కారేపల్లి,జూన్ 03, ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సదస్సు మంగళవారం సింగరేణి మండల పరిధిలో ప్రారంభమైంది. మండల కేంద్రమైన సింగరేణి గ్రామపంచాయతీ,గిద్ద వారి





గడెం,వెంకటయ్య తండాలో భూమి సమస్యల వివరాలను తెలుపుతూ వ్యవసాయదారులు తమ దరఖాస్తులను తాసిల్దార్ ఎస్.సంపత్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ ఎస్. కృష్ణయ్య,లకు అందజేశారు. పెండింగ్ దరఖాస్తులను ఇదివరకే చేసినప్పటికీ వాటి పూర్తి వివరాలను సైతం మరల దరఖాస్తులో పేర్కొన్న విధంగా పూర్తి సమాచారంతో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మార్వో సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాసు పుస్తకంలో ఉన్న సర్వే నంబర్లలో సవరణ, పాసుపుస్తకం లో సర్వేనెంబర్ లేకున్నా,వారసత్వం, భాగం పంపకాలు,సాదా బైనామ కొనుగోలు, పట్టాదారు వివరాలు,పట్టా హక్కుల గురించి లేదా ఇతరులపై ఎలాంటి సందేహాలు ఉన్న వాటిని ఈ సదస్సులో నివృత్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయదారులు మండల పరిధిలో జరిగే భూభారతి సదస్సును రైతులు ఉపయోగించుకొని తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు అందుబాటులో లేనియెడల వారి దరఖాస్తులను మండల కేంద్రంలో ఈనెల 18వ తారీకు లోపు అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి ఎస్. కృష్ణయ్య,ఆర్ఐ,ఎస్. నర్సింహారావు, సిబ్బంది వేణుగోపాల్, వెంకట్, చాంద్మియా, కవిత, యాకూబ్ పాషా,శ్రీకాంత్,జ్యోతిబాస్,బాజీ తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

కారేపల్లి,జూన్ 3, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీలో మంగళవారం అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు, గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి పాలనలో రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిరుపేదలైన 12 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పలు పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధిని కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ.

కారేపల్లి, జూన్ 3, ప్రజా జ్యోతి : సింగరేణి మండలం పరిధిలోని పలు గ్రామాలతో పాటు మాణిక్యారంలో 15 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు మంగళవారం పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేస్తుందని, అయితే తొలి విడతగా కొందరికి మంజూరి చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు నిరంతర ప్రక్రియ అని, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు విడతల వారీగా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. నవీన్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొర్లపాటి కృష్ణమూర్తి, చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న), ఈదర చలపతి, నూనావత్ గన్యా, భూక్యా రాంబాబు, భూక్యా కోటయ్య, ధారావత్ వీరన్న, గుగులోత్ వీరన్న, దేగటి గోపాల్, అనసూరి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత పాటించాలి

ఇల్లందు, జూన్ 3, ప్రజాజ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు చేసిన అందజేసిన వారిచే త్వరగా ఇంటి నిర్మాణాలు ప్రారంభించేలా చూడాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకరయ్య, మున్సిపల్ సిబ్బంది, వార్డు సభ్యులు, వార్డు ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం రూపకల్పన

- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క
- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఆగస్టు 15 నాటికి భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూ భద్రత కల్పిస్తాం
- మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నక్షాలు లేకుండా మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు. దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెలంగాణ టెనెన్సీ యాక్ట్ 1950 ద్వారా పేదలకు భూ హక్కులను కల్పించామని , 1971 ఆర్.ఓ.ఆర్. చట్టం, 1973 భూ సంస్కరణల కారణంగా రైతులకు చాలా మేలు జరిగిందని, ఈ చట్టాల కారణంగా భూమి లేని నిరుపేదలకు మిగులు భూమి పంపిణీ చేసి వారికి గౌరవం కల్పించామని అన్నారు. 2020 సంవత్సరంలో వచ్చిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని, భూమి హక్కులు లేకపోయినా అదనంగా పాస్ పుస్తకాలు అందించడం, గత చట్టాల వల్ల వచ్చిన భూ హక్కులను కాల రాస్తూ మరొకరి పేరు మీద భూములు ఎక్కించడం వంటి అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని అన్నారు. మార్పులు, చేర్పులు చేసేందుకు రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి అవకాశం లేకుండా గత ప్రభుత్వం చట్టం తీసుకుని వచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఉపయోగ పడే విధంగా అందరి సలహాలు స్వీకరించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో భూమి సుంకం చెల్లించే సమయంలో రైతులు తమ పేరిట భూములు ఉన్నాయని వివరాలను చెక్ చేసుకునే సౌలభ్యం ఉండేదని, ధరణి చట్టం వల్ల అటువంటి అవకాశం లేకుండా పోయిందని డిప్యూటీ సీఎం తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూమి అమ్మకాల, కొనుగోలు వివరాలను అప్ డేట్ చేస్తూ, భూ రికార్డులను మాన్యువల్ గా రాసి పంచాయతీ కార్యాలయంలో అతికించడం జరుగుతుందని అన్నారు. భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాలు పేదలకు అసైన్డ్ చేస్తూ పంపిణీ చేయడం జరిగిందని, ధరణి లో ఇట్టి భూములను పార్ట్ బీ లో పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని, అర్హులైన వారికి భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మిగులు భూములను ఇంటి పట్టాల పంపిణీ, భూ పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశ పెడ్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారుల దగ్గరే పరిష్కరించుకునేలా అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పట్టాపాస్ పుస్తకాలలో ఉన్న తప్పుల కారణంగా రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న తక్కువ విస్తీర్ణం భూమికి కూడా కొన్ని చోట్ల పట్టాలలో వేల ఎకరాలు ఉన్నట్లు ఉందని, దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని మంత్రి తెలిపారు. భూముల ధరలు పెరిగిపోవడం వల్ల అన్నదమ్ములు, స్నేహితుల మధ్య కూడా గొడవలు జరిగి హత్యల వరకు దారి తీస్తున్నాయని, వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, మన శక్తి మేరకు వేగవంతంగా సర్వే చేసి నిఖార్సైన రికార్డులు తయారు చేస్తామని అన్నారు. దేశంలో శాంతి భద్రతలు మన తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతంగా ఉన్నాయని, ప్రజా ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులను సాధించిందని, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడుతుందని మంత్రి అన్నారు. భూముల రికార్డులు సక్రమంగా నిర్వహించేందుకు రైతులు, భూ యాజమానుల నుంచి టోకెన్ అమౌంట్ సేకరించాలని మంత్రి సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఒకే సంవత్సరంలో 36 వేల కోట్ల రూపాయలను నేరుగా అందించామని తెలిపారు. నాట్లకు ముందే రైతు భరోసా పథకం నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత క్రింద ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేసిందని, వీటిని గుడిసెలలో ఉండే పేదలను ఎంపిక చేసి అమలు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక అనర్హుడికి ఇండ్లు కేటాయించినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్లు విశాలంగా ఉంటే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, రోడ్డు విస్తరణ కోసం ప్రజలు ముందుకు రావాలని మంత్రి తెలిపారు. దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం మన జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభిలాష మేరకు ప్రభుత్వం పాలన అందించాలనే లక్ష్యంతో, గత పాలకులు ప్రజలపై రుద్దిన ధరణి చట్టం వల్ల రైతులు, ఆసాములు పడిన ఇబ్బందులు తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను స్టడీ చేసి భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రవేశ పెట్టిందని అన్నారు. భూ భారతి చట్టం అమలు ప్రజలపై ఎటువంటి ప్రభావం ఉంటుందో గమనించాలని ముందస్తుగా నాలుగు మండలాలను, రెండో విడతలో ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజల నుంచి ఒక రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా వారికి ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, పేదలకు చుట్టంగా భూ భారతి చట్టం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఆగస్టు 15 నాటికి ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు



భద్రత కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని 413 గ్రామాలలో సరైన భూ రికార్డులు, నక్షాలు లేవని, వీటిలో 5 గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టి దేశంలోని 5 ప్రముఖ సంస్థల ద్వారా సర్వే చేస్తున్నామని, వీటిలో ములుగుమాడు గ్రామం కూడా ఉందని అన్నారు. డ్రోన్, డిజిపిఎస్ వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి కొలతలలో ఎటువంటి పొరపాటు లేకుండా పకడ్బందీగా నక్షా తయారు చేస్తామని అన్నారు. భూ హక్కులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న గతంలో సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి ఉండేదని, నేడు రెవెన్యూ కోర్టుల ద్వారా అధికారుల వద్ద వాటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు వరకు పేదలకు పంచిందని, అటువంటి భూములను ధరణితో పేరుతో లక్షలాది ఎకరాలను తారుమారు చేశారని, వీటిలో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తామని, అసైన్డ్ భూ హక్కుదారులకు కూడా పూర్తి హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూముల సర్వే చివరి సారిగా 1950 లలో కొంతమేర జరిగిందని, అనంతరం చిన్న కుటుంబాలు ఏర్పడి నప్పటికీ చాలా కాలం వరకు సర్వే జరగలేదని అన్నారు. భూముల సర్వే నెంబర్లలో రెండు కోట్ల వరకు సబ్ డివిజన్లు ఉంటే, 40 లక్షల వరకు మాత్రమే మ్యాప్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విలేజ్ మ్యాప్ లేని 413 గ్రామాల్లో నూతనంగా సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ములుగుమాడు గ్రామం నుంచి సర్వే ప్రారంభమవుతుందని కమీషనర్ తెలిపారు. డ్రోన్, డిజిపిఎస్ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే చేస్తామని, దీని వల్ల ఖచ్చితమైన భూ కొలతలు తీసుకోవచ్చని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ, విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని సిసిఎల్ఏ కమీషనర్ తెలిపారు. ప్రభుత్వమే సర్వే చేయకుండా భూ యాజమాన్యులు కూడా ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నమోదు చేసి అనుమతి తీసుకుంటే భూ సర్వే క్రింద నమోదు అవుతుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ములుగుమాడు గ్రామంలో ఉన్న ప్రతి ఇంచు భూమికి సర్వే చేసి పట్టా పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా భూ హక్కు దారులకు అందిస్తామని అన్నారు. పారదర్శకంగా సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆగస్టు 15 నాటికి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ ములుగుమాడు గ్రామంలో చేపట్టే పైలెట్ సర్వే కార్యక్రమం చాలా కీలకమైందని, ఇందులో వచ్చే ఫలితాలను ఆధారం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ములుగుమాడు గ్రామంలో కనీసం 4 నెలల పాటు ఈ సర్వే జరుగుతుందని, గ్రామ పెద్దలు సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిగా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి భూ భారతి చట్టం అమలు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ములుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ తెలిపారు. భూములు సర్వే చేసిన తర్వాతే యాజమాన్య హక్కులు స్పష్టంగా తెలుస్తాయని, భూమి పంచుకునే సమయంలో సర్వే చేసుకోని కారణంగా పట్టాలో ఒక భూమి ఉంటే మనకు కబ్జాలో మరో భూమి ఉంటుందని, నక్షాలు లేని ములుగుమాడు గ్రామంలో సర్వే చేయాల్సిన అవసరం ఉందని గమనించి ఈ ప్రక్రియ చేపట్టామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. గతంలో జరిగిన సర్వే ఆధారంగా భూ రికార్డులు ఉన్నాయని ప్రస్తుతం ములుగు మాడు గ్రామంలో సర్వే పైలెట్ ప్రాజెక్ట్ చేస్తున్నామని, ఆదునిక సాంకేతికత డిజిపిఎస్ వ్యవస్థ, డ్రోన్ లను వినియోగిస్తూ భూముల వివరాలు స్పష్టంగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్న లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారూ

## ప్రైవేటు కాలేజీల అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి

### ఆకర్షణీయమైన బ్రోచర్లతో విద్యార్థులను మోసం చేస్తున్న కార్పొరేట్ కాలేజీలు

### ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేటు కాలేజీలను వెంటనే సీజ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ డిమాండ్

భద్రాచలం టౌన్, జూన్ 3 ప్రజాజ్యోతి : ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న



యాజమాన్యం పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాచలం పట్టణం లో ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను, వారి తల్లి తండ్రుల ను ఆకర్షణీయమైన బ్రోచర్లతో విద్యార్థులను బురిడీ కొట్టిస్తున్న ప్రైవేటు కాలేజీల యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం నకిలీ బ్రోచర్ల తో ప్రచారం చేస్తుంటే విద్యా శాఖ అధికారులు నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటోనని ప్రశ్నించారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేటు కాలేజీలపై సంభందిత అధికారులు వెంటనే విచారణ జరిపించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం లో ఆదివాసి విద్యార్థులే ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఉన్నారని ఆదివాసి విద్యార్థులను కార్పొరేట్ కాలేజీలు యాజమాన్యం బురిడీ కొట్టించి ఆదివాసి విద్యార్థులను అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని ప్రైవేటు కాలేజీల యాజమాన్యం కొంతమంది విద్యార్థుల విలువైన సర్టిఫికెట్లు తమ దగ్గర ఉంచుకుని పెండింగ్ ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు విద్యార్థుల చేతికి ఇస్తాం లేకుంటే ఇయ్యాం మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అంటూ విద్యార్థులపై కొంత మంది కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు బుకాయిస్తు ఆదివాసి విద్యార్థులను బెదిరిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు మరలా జరగకుండా కాలేజీల యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులకు భిన్నంగా ప్రైవేటు కాలేజీలు నిర్వహిస్తున్న కాలేజీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు ఉన్న కాలేజీలను డీస్ ప్లే పెట్టాలని మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని కాలేజీలను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. అమాయక ఆదివాసి విద్యార్థులను ర్యాంకుల పేరిట బురిడీ కొట్టిస్తున్న ప్రైవేటు కాలేజీల యాజమాన్యం పై విద్యా హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచాలం పట్టణంలోని ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల దాందా యదేచ్ఛగా నడిపిస్తుంటే విద్యా శాఖ అధికారులు నోరు మెదపక పోవటం కారణాలు ఏమిటోనని అధికారులను ప్రశ్నించారు. విద్యా శాఖ అధికారులు తక్షణమే స్పందించి కార్పొరేట్ కాలేజీల పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంపత్ చందర్రావు కిరణ్ అశోక్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

ఇల్లందు, జూన్ 3, ప్రజాజ్యోతి : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీరా బావ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ





సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా శ్రీ సువర్చల సహిత అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలివేరీ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీను, తోట లలిత శారదా, టిబిజికెఎస్ నాయకుడు ఎస్. రంగనాథ్, బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మునిగంటి శివ, కడంగంచి వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, రామ్ లాల్ పాసి, అజ్మీరా నరేష్, గుగులోత్ సోమన్న, భూక్యా నందు, బోడ రమేష్, గుగులోత్ శ్రీనివాస్, మాలోత్ రాము, అజ్మీరా రాందాస్, భూక్యా శ్రీను, ధరావత్ రమేష్, నెమలి నిఖిల్, ములుగుండు ఉపేందర్, ఈదుల ముత్తయ్య, బజారు సత్యనారాయణ, వార రమేష్, ఇమ్రాన్, పూర్ణా చారి, వీరబాబు, చిన్నారి, కొండు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### గ్రామంలోని రేషన్ షాపును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ ప్రతినిధి జూన్3(ప్రజాజ్యోతి): హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి మంజుల అనే మహిళ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణ పనులనుమంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ . ప్రావీణ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సదరు





మహిళా లబ్ధిదారు కుటుంబ సభ్యులు, అధికారులు, స్థానికుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇంటి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా నెల రోజుల్లో పూర్తయ్యే విధంగా చూడాలని లబ్ధిదారు కుటుంబ సభ్యులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణ బిల్లులను చెల్లించడం జరుగుతుందన్నారు. ఐనవోలులోని రెండో రేషన్ దుకాణం ద్వారా బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. రేషన్ షాప్ స్టాక్ రిజిస్టర్ పరిశీలించి. రేషన్ దుకాణానికి వచ్చిన కార్డుదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. బియ్యం రెగ్యులర్ గా తీసుకెళ్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్ జిల్లా పౌరసరఫరాల అధికారి కొమరయ్య, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, సంబంధిత అధికారులు,స్థానికులు పాల్గొన్నారు.

## లష్కరే ముసుగుకు చైనా రక్షణ

మొదటిపేజీ తరువాయి..

శశిథరూర్ వివరించారు. లష్కరే తొయిబా ఏర్పాటు- చేసిన టీఆర్ఎఫ్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజే దాడికి తామే బాధ్యులమని ప్రకటించిందని, అయితే ఇందువల్ల తలెత్తే పరిణామాల గుర్తించి పాక్‌లోని సోషల్ మీడియా హ్యాండిలర్స్ దానిని డిలీట్ చేశారని చెప్పారు. యూఎన్ఎస్‌సీ ప్రెస్‌మీట్‌లోనూ టీ-ఆర్ఎఫ్ ప్రస్తావన చేర్చాలని ఇండియా పదేపదే కోరినప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వం చైనాలోని తమ మిత్రుల అండతో ఆ పేరును తప్పించిందని, కనీసం దాని ప్రస్తావన కూడా లేదని వివరించారు. ఈ పద్ధతి మారాలంటే భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ ఉండాలన్నారు.

## ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్



వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు

మొదటిపేజీ తరువాయి..

మండలం రామచంద్రాపురానికి చెందిన దర్శనం నాగరాజు.. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఉంటూ తాపీమేస్త్రిగ్రా పనిచేసేవాడు. సరూర్‌నగర్ పరిధిలో ఉండే మైనర్ బాలికను 2024లో పెళ్లి పేరుతో తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. పోక్సో యాక్ట్‌తో పాటు చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన సరూర్‌నగర్ పోలీసులు నాగరాజును అరెస్టు చేసి జైలుకు తరలించారు. దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసిన విచారణాధికారి సైదిరెడ్డి... కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట ట్రాక్ర్ కోర్టు.. నాగరాజుకు 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.6 లక్షల పరిహారం ప్రకటించింది. కేసు నమోదైన అనతి కాలంలోనే నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన విచారణాధికారి, న్యాయవాదులు, కోర్టుకు.. బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వసతి గృహ కార్మికుల వేతనాలుచెల్లించేదాక పోరాటం: సిఐటియు

ప్రజాజ్యోతి జూన్ 03.(గద్వాల డివిజన్) వసతి గృహ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలుచెల్లించేదాక వారికిఅండగా ఉంటూపోరాడతామని సీఐటీయూ జోగులంబా జిల్లా అధ్యక,కార్యదర్శులు వెంకటస్వామి వివి నరసింహ అన్నారు.మంగళవారం వసతి గృహ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదలచేయాలని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ వసతి గృహ కార్మికులకు 7 నెలలు బీసీ వసతి గృహ కార్మికులకు 6 నెలలుగాప్రభుత్వం వేతనాలుఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు అత్యవసర సర్వీసులతో సమానంగా వసతి గృహాలలో విధులు నిర్వర్తిస్తున్నకార్మికులకు నెలలతరబడి వేతనాలు పెండింగ్ లో పెడితే కార్మికుల కుటుంబాలు ఏ విధంగా బ్రతకాలని ప్రశ్నించారు ఏజెన్సీ లతో సంబంధం లేకుండా ఎస్సీ బీసీ కార్పొరేషన్ ల ద్వారా కార్మికులకు వేతనాలుఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లా సంక్షేమ అధికారుల నిర్లక్ష్యంబాధ్యతరాహిత్యం వల్ల వసతి గృహ కార్మికులకు పీఫ్ %జూ×% కార్మికుల ఖాతాలోసక్రమంగా జమ కావడంలేదని విమర్శించారు ఇష్టారీతి లో మెట్రిక్ వారిని పోస్టు మెట్రిక్ కు పోస్టు మెట్రిక్ వారిని ప్రీ మెట్రిక్ హాస్టల్ కు,అధికారులకు అనుకులంగా ఉన్న వారిని జిల్లా కార్యాలయాలలో డ్యూటీ లువేసుకుంటున్నారని విమర్శించారు బీసీ కళాశాల వసతి గృహంలో నాలుగు నెలలుగా పని చేసే వారు రావడం లేదని ఆ భారం ఉన్న ఇద్దరు కార్మికులపైనే పడుతుందని,ఈ విధంగా జిల్లా లోని అనేక వసతి గృహాలలో ఇదే పరిస్థితి నెలకొన్నదని,ఉన్న కార్మికులే అదనంగా పని బారాలు మొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కాసులకు కక్కుర్తి పడి గత ప్రస్తుతఅధికారులు ఇష్టారీతి లో వసతి గృహాలలోకార్మికులను నియమించుకుంటున్నారని వారికి వేతనాలచెల్లింపులో మాత్రంనిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని విమర్శించారు చనిపోయిన సస్పెండ్ అయిన వారి స్థానాలలో ఏళ్ల తరబడి పని చేస్తున్న వారిని కాకుండా ఏటువంటి నోటిఫికేషన్ జారీ చేయకుండా వర్కర్స్ ను నియమించుకుంటున్నారనివిమర్శించారు దీనివల్ల ఏళ్ల తరబడిపనిచేస్తున్న వారికి గుర్తింపు లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా అధికారులు వసతి గృహాలలో పని చేస్తున్న కార్మికులకు నియామక పత్రాలు వారి హెూదాలు తెలిపే జాబ్ చార్ట్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు వసతి గృహ కార్మికుల వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించకపోతే దీర్ఘ కాల ఉద్యమం చేపడతామని హెచ్చరించారు అనంతరం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణకుఅందజేశారు ఈ కార్యక్రమంలో వసతి గృహ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ కుమార్ ఆనంద రాజు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వసతి గృహ కార్మికుల సంఘం జిల్లా కోశాధికారి జయాకర్ ఉపాధ్యక్షులు శశికళ లక్ష్మి సహాయ కార్యదర్శులు ప్రవలిక చింతరెవుల కార్మికులు గోపాల్ హైమావతి రామకృష్ణ అంజి శ్రీదేవి పద్మ పాల్గొన్నారు






## ప్రజల కోసం జీవించిన ప్రజా నాయకుడు కా. నాయక్వాడి నరసయ్య

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

ప్రజాజ్యోతి న్యూస్, నిజామాబాదు: ప్రజల కోసం నిరంతరం తపించిన ప్రజా నాయకుడు కామ్రేడ్ నాయక్ వాడి నరసయ్య అని ఆకుల పాపయ్య అన్నారు. అర్సపల్లి మాజీ కార్పొరేటర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు నేడు అర్సపల్లిలోని స్వగృహంలో ఉదయం 3:30 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు పార్టీల నాయకులు నివాళులు అర్పించారు. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సి పి ఐ ఏం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లా విప్లవోద్యమానికి అర్సపల్లి గ్రామం పురిటి గడ్డ వంటిది అన్నారు. అందులో కామ్రేడ్ నాయక్ వాడి నరసయ్య 70 వ దశకం నుండి ఈ విప్లవ ఉద్యమం కోసం చేసిన కృషి ఎనలేనిది అన్నారు. మొదట ప్రజా నాట్య మండలిని ఆరెట్టి నారాయణ గారితో కలిసి స్థాపించి, ఆ ప్రజానాట్యమండలి ద్వారా సమాజంలో ఉన్న రుగ్మతలను, అసమానతలను పోగొట్టడానికి అనేక కార్యక్రమాలు చేశారన్నారు. ముఖ్యంగా కుట్ర వీధి భాగోతం లో ఆనాటి ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు అన్నారు. పరిష్కారం, నాంది లాంటి నాటికలను ఆయన బృందం విరివిగా ప్రదర్శించారనీ తెలిపారు. సిరిసిల్ల జగిత్యాల పోరాటంలో ఈ నాటికలను విస్తృతంగా అన్ని ప్రాంతాల్లో ప్రదర్శించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు మొట్టమొదటి మహాసభ 1974లో జరిగిన సభలో కుట్ర వీధి భాగోతాన్ని నాయక్వాడి నరసయ్య బృందం ప్రదర్శించింది అని తెలిపారు. న్యూ డెమోక్రసీ పార్టీ తరపున అర్సపల్లి నుంచి కౌన్సిలర్ గాను కార్పొరేటర్ గాను పోటీ చేసి గెలుపొంది అర్సపల్లి లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అక్కడి ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండేవాడని తెలిపారు .విద్య వైద్యం అక్కడి ప్రజలకు అందడం కోసం తన వంతు ప్రయత్నం చేశారని తెలిపారు. అందుకే అర్సపల్లి ప్రజలందరూ ఆయనను చిన్న నుంచి పెద్ద వరకు తాత అని పిలుచుకుంటూ తమ ఇంట్లో సభ్యుడిగా భావిస్తారని అన్నారు. నిజాంసాగర్ ఉద్యమంలోనూ సింగూరు నీళ్లను ఇందూరుకు అందివ్వాలని ఉద్యమంలోనూ తాను ముందున్నాడని తెలిపారు. అఖిలభారత రైతు కూలీ సంఘం ఐకేమ్స్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య గారు మాట్లాడుతూ సారంగాపూర్ చక్కెర కర్మగారాన్ని కాపాడుకోవడం లోనూ అక్కడ చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1970లో నాటినుండి నేటి వరకు తాను తుది శ్వాస విడిచేంతవరకు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రజల కోసం ఆలోచించేవాడని అన్నారు. ఎన్నడూ విప్లవోద్యమాన్ని వీడని గొప్ప ప్రజా నాయకుడని అన్నారు. అలాంటి నాయకుడు అనారోగ్యంతో భౌతికంగా దూరం కావడం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు ఆయన ఆశయం సమసమాజమని అంతరాలు లేని సమాజం కావాలని కోరుకున్నాడని అలాంటి సమాజాన్ని సాధించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అందుకోసం తమ పార్టీ నిబద్ధతతో కృషి చేస్తుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఎన్ .దాసు, బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు చింత భూమేశ్వర్,సూర్య శివాజీ, అఖిలభారత రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి ప్రభాకర్, ప్రజాపంథా నాయకులు వెంకటి, సి పి ఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సిపిఐ నాయకులు కంజర భూమయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ప్రస్తుత రాష్ట్ర రైతు కార్పొరేషన్ సభ్యులు గడుగు గంగాధర్, బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరాల రత్నాకర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, నగర కార్యదర్శి సాయి బాబా, అర్సపల్లి మాజీ కార్పొరేటర్ లు నవీన్,వెంకటేశ్వర్లు, ప్రజానాట్య మండలి వ్యవస్థాపక సభ్యులు నాగన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు, బంధువులు అర్సపల్లి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# రానున్న రోజుల్లో స్థానికులకు ఉపాధి కలిగేనా..?

### పారిశ్రామిక ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల వ్యక్తులదే హవా..

### రానున్న రోజుల్లో స్థానిక పారిశ్రామిక చుట్టుపక్కల గ్రామాలు వలస పోవాల్సిందే అని నిపుణుల అంచనా

### వరి నాటేసి నుంచి మొదలు కొంటే ఆధునిక వ్యవసాయ రంగ యంత్రాలను నడిపే ఇతర రాష్ట్రాల వారే

### ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

మనోహరాబాద్, మే 31 ( ప్రజా జ్యోతి ) మినీ ఇండియా చెప్పుకోబడుతున్న మెదక్ జిల్లాలో కళ్ళకల్, గత ప్రభుత్వం నుంచి మినీ ఇండియా అని చెప్పుకోవచ్చు. ఇక్కడ ప్రతి రాష్ట్రానికి ఒక్కో కుటుంబం జీవనం కొనసాగిస్తున్నాయి. వీరిని ఆధారంగా చేసుకొని ఇతర రాష్ట్రాలకు చెందిన కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంతో పారిశ్రామికవేతలతో కమిషన్లకు కక్కుర్తి పడి ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కుటుంబాలకు ఉపాధి ఇస్తామని నమ్మబలికించి పెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. ఇదిలా ఉంటే కుటుంబం లేకుండా వచ్చిన వారిని అలుసుగా చేసుకున్న కాంట్రాక్టర్లు కమిషన్ల కక్కుర్తి తో పరిశ్రమలలో వారు చనిపోయిన పట్టించుకోకపోవడం ఒక గమన హారం. ఇలా చేయడంతోనే స్థానికేతులకు మున్ముందు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని నిపుణుల సమాచారం. పారిశ్రామిక ప్రాంతాల చుట్టుపక్కల గ్రామాల వారు యువకులు యువకులు జలసాలకు అలవాటు పడి ఉపాధి ఉద్యోగరీత్యా మర్చిపోతున్నారని పలు గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు. రానున్న రోజుల్లో పారిశ్రామిక ప్రాంతాల చుట్టుపక్కల వారు వలసపోక తప్పదని పలువురు ఆవేదన. ఇప్పటికే ఇతర జిల్లాల నుంచి వచ్చి హైదరాబాద్కు చుట్టుపక్కల ఉన్న గ్రామాల పొలాలలో లే అవుట్ లలో అడ్డ మీద కూలీలుగా పని చేసుకుని నిత్యం పూట గడుపుతున్నారని పలువురు వాపోతున్నారు. ఎప్పుడు ఏ ఫంక్షన్ వస్తుందో ఉచితంగా మద్యం మాంసం పెడతారు అని ఎదురుచూస్తున్నారు. అని పలువురు వాక్యానిస్తున్నారు. ఇలా జరుగుతే రానున్న రోజుల్లో పారిశ్రామిక ప్రాంతాల చుట్టుపక్కల గ్రామాలకు జలసాలు తప్ప వేరే అలవాటు పడరని నిపుణులు అంటున్నారు. పారిశ్రామికవేత్తలు స్థానికుల పై కంటే ఇతర రాష్ట్రాల వ్యక్తులపై ఎక్కువగా మగ్గుచూపడంతో రానున్న రోజుల్లో నిరుపేదలే కాకుండా స్థానికులు కూడా ఉచిత అలవాట్లకు పాల్పడుతున్నారని పలువురు భావిస్తున్నారు.

**మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని రెండవ పారిశ్రామిక ప్రాంతంగా చెప్పుకోబడుతున్న పారిశ్రామిక ప్రాంతమైన కల్లకల్, మిన్ ఇండియా అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం గెలవగానే 800 వందల ఎకరాలు లోకేష్ కార్ల కంపెనీ పేరట ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో రైతుకు ఒక ఎకరాకు 5 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వగా ఇక్కడ సర్వే ప్రకారం ఎక్కువ ప్రభుత్వ భూములు ఉండడంతో గెలిచిన ప్రభుత్వాలు నజరేసి ప్రభుత్వ భూములను అమ్మేశారు. ఇక్కడ చూస్తుంటే వరియేసి నాట్ల నుంచి మొదలుకుంటే ఆధునిక వ్యవసాయ యంత్రాలు నడిపే వరకు ఇతర రాష్ట్రాల వారిని ప్రజలు రానున్న రోజుల్లో మాకు ఉపాధి కరవైతుందా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.**



## సోషల్ మీడియా ప్రొఫైల్ ఉండాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. ఈ మేరకు మార్గదర్శకాలను వివిధ దేశాల్లోని అమెరికా ఎంబసీలకు పంపించారు. సోషల్ మీడియాలో లేని వారు, తమ అకౌంట్‌లను బయటి వారు చూడకుండా ఆంక్షలు పెట్టేవారి వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అంటే, సోషల్ మీడియాలో లేని దరఖాస్తుదారులను కాన్సులార్ అధికారులు అనుమానాస్పదులుగా, తప్పించుకుని తిరిగే వారిగా భావించే ప్రమాదం ఉందని పరిశీలకులు అంటున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్‌లు, గెస్ట్ స్పీకర్లు, టూరిస్టులు.. ఇలా హార్వర్డ్‌ను సందర్శించాలనుకునే వారందరికీ తాజా నిబంధన వర్తిస్తుందని మంత్రి రూబియో తెలిపారు. విదేశీయుల విషయంలో అమెరికా నిబంధనలు మరింత కఠినం చేయనుందనే దానికి సంకేతంగా తాజాగా రూల్స్‌ను భావించాలని పరిశీలకులు చెబుతున్నారు. వీసా ఇంటర్వ్యూలకు సంబంధించి భద్రతా ప్రమాణాల పునఃపరిశీలన కోసం ఉద్దేశించిన పైలట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నిబంధనలను అమెరికా రూపొందించింది. ఈ నిబంధనలపై న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విధానంతో ఎవరికీ ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక కం-టె-ంట్ పోస్టు చేయడంతో పాటు- ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా లేకపోయినా అభ్యర్థులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. వ్యక్తిగత గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛ హద్దులను అతిక్రమించేలా తాజా నిబంధనలు ఉన్నాయని విమర్శిస్తున్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967